వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
గురువారం 28, సెప్టెంబర్ , 2023 16 పేజీలు



భక్తుల కోలాహలం... ఆటపాటలతో అదరగొట్టిన జనం

వాడ వాడల నుంచి కదిలిన గణనాధులు

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో కన్నుల పండువుగా గణేష్ నిమజ్జనం

# బై బై గణేశా..



ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ : నవరాత్రులు కొలువుతీరిన గణనాధులు గంగమ్మ ఒడికి చేరారు. ఉమ్మడి వరంగల్‌లో వాడ వాడల వెలసిన బొజ్జ గణపయ్యలు బుధవారం శోభయాత్రగా కన్నుల పండువుగా నిమజ్జనానికి బారులు తీరారు. భక్త జన సందోహం నడుమ ఆటపాటలతో, డప్పు చప్పల్లతో, డీజే సౌండ్స్, బాణాసంచా వెలుతురుల నడుమ అట్టహాసంగా గంగమ్మ ఒడికి చేరారు. చిన్న, పెద్ద అనే తేడానే లేదు. డీజే సౌండ్లు, డప్పు చప్పలతో యువతీ యువకులు కేరింతలు కోరుతూ వాగు చేసిన నృత్యాలు కండ్ల ముందే కదలాడుతున్నాయి. శోభాయాత్రగా వస్తున్న గణనాధులను చూసేందుకు 2కళ్ళు కూడా చాలవు... అన్నట్లుగా ఊరేగింపుగా బయలుదేరి వెళ్ళారు.

వివరాలు లోపలి పేజీల్లో

## సింగరేణిలో గుర్తింపు ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్



అక్టోబర్ 28న సింగరేణి వ్యాప్తంగా ఎన్నికలు

బ్యాలట్ పద్దతిలో ఎన్నికల నిర్వహణ

16లో..






## నేడు ములుగుకు మంత్రి హరీష్ రావు రాక





16లో..

మెడికల్ కళాశాల పనులకు,33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన, ఆసుపత్రిలో ఎస్.ఎన్.సి.యు ప్రారంభం




# అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ర్యాలీ




కొత్తగూడ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త
అంగన్వాడీ టీచర్లను వెంటనే పర్మినెంట్ చేసి వారి న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లు నిరవధికంగా కినసాగిస్తున్న 17వ రోజు సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించి మినీ టీచర్లకు ఎటువంటి శరతులు లేకుండా మేన్ టీచరుగా గుర్తించాలని అన్నారు. రిటైర్డ్‌మెంట్ బెఫిట్స్ టీచర్స్ 10 లక్షలు, వెల్పర్లకు 5 లక్షలు ఇవ్వాలని వేతనంలో సంగం పెన్షన్ నిర్ణయించి పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, పుల్లన్న, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీట్ ఆధికారిపై ఎఫ్ఆర్వోకు ఫిర్యాదు

కొత్తగూడ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త
బీట్ ఆధికారి పై ఓ వ్యక్తి ఎఫ్ఆర్వోకు ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం కొత్తగూడలో జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి కొద్ది రోజుల క్రితం తన ఇంటి ఆవరణలో నీరు అవసరాల కొరకు బోరు వేయించుకుంటుంటే ఇంటి వద్దకు వచ్చిన కొత్తగూడ బీట్ అధికారి డిమాండ్ చేయగా అతనికి రూ. 8వేలు ఇవ్వానని బాదితుడు బుధవారం ఎఫ్ఆర్వో కు ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఆర్వో అతని పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాదితుడు తెలిపారు. దీనిపై ఎఫ్ఆర్వో ను వివరణ కోరగా ఫిర్యాదు చేసింది వాస్తమే అని అతని పై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త
ఆచార్య కొండా బాపూజీ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆదరశంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల్లో బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమరాణి, సురేష్, సమత, కిరణ్, బషీర్, రమేష్, దేవేందర్, కృష్ణమూర్తి, సందీప్, లక్ష్మన్, సునీత, అనిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కొత్తగూడ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త
కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతిని పద్మశాలీ సంఘం కొత్తగూడ మండల అధ్యక్షులు కుసుమ రాజన్‌బాబు అధ్యక్షతన బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు సామల రమేష్, కోశాధికారి దేశులపల్లి రాజు, సహాయకార్యదర్శి దేవులపల్లి రాజేశ్వర్, తాటి శ్రీను, మేరుగు శ్రీను, వలపదాసు వర్ధరాజు, కుసుమ రాజేశ్వరి, దేవులపల్లి పంచాక్షరి, కుసుమ రజిని, తుల భవాని తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మకు పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్



పరకాల, ప్రభాతవార్త
పరకాల పట్టణంలోని నిమజ్జన ప్రాంతమైన చలివాగు వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ సొద అనిత రామకృష్ణ తొలుత గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాలు వెలిగించి కౌన్సిలర్లతో కలిసి నిమజ్జనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనాన్ని పట్టణ ప్రజలందరూ ప్రశాంతంగా నిర్వహించుకునేలా ఏర్పాటు చేశామన్నారు. రోడ్డు ఇరువైపులా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ గణనాథులనునిమజ్జనం చేయడానికి క్రేన్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ శేషు, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, గొర్రె స్రవంతి రాజు, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందంగౌడ్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, మున్సి పాలిటీ ఇంచార్జ్ గంజి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు



కొత్తగూడ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త
ఎస్‌జీఎఫ్ వాలీ బాల్, ఖో ఖో, కబడ్డి క్రీడలు గత రెండు రోజుల నుండి కొత్తగూడ మండల కేంద్రంలో గూడూరు జోనల్ ఒలంపిక్స్ అధ్యక్షులు వజ్జ సురేందర్ అధ్యక్షతన క్రీడలు ప్రారంభించడం జరుగుతుందని ఎస్‌జీఎఫ్ గూడూరు జోనల్ కన్వీనర్ కొమ్మాలు తెలిపారు. అండర్ 17 సంవత్సరాల విభాగంలో ఖో ఖోలో ప్రథమ బహుమతి గంగారం మండలానికి చెందిన గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, గూడూరు మండలానికి చందిన మట్టెవాడ గిరిజన బాలురు పాఠశాల గెలుపొందారు. ఖో ఖో 14 సంవత్సరాల విభాగంలో మడగూడ పాఠశాల బాలురు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి గూడూరు మండలం సీతానగర్ పాఠశాల, వాలీ బాల్ 17 సంవత్సరాల మడగూడెం ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి గూడూరు ఈఎంఆర్ఎస్ పాఠశాలకు, 14 విభాగంలో ఎంఎంఎస్ ప్రథమ బహుమతి మచ్చర్లకు, ద్వితీయ బహుమతి మడగూడెం గెలుపొందినట్లు తెలిపారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలపై బుధవారం ప్రకటన జారీ చేశారు. 9 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు గణనాథునికి పూజలు నిర్వహించారని, తదుపరి గణనాథుడు గంగమ్మ ఒడికి చేర్చుతున్నారని, నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్‌దాటి భక్తులు రావొద్దని అన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. గజ ఈతగాళ్లు, పడవలు, లాంచీలు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఇతర జిల్లాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు వచ్చే అవకాశం ఉన్నందున నిమజ్జన కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



## క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలి

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 - ప్రభాతవార్త:
క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానంగా స్వీకరించాలని సింగరేణి ఉద్యోగులకు కంపెనీ స్థాయి చెస్, క్యారమ్స్ పోటీల ముగింపు సమావేశంలో జీఎం పర్సనల్ సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు అన్నారు. కార్పోరేట్ ఏరియా కేసీవోఏ క్లబ్‌లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గత 2 రోజులుగా జరుగుతున్న కంపెనీస్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, ఓటమి చూసిన జట్లు పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్‌లో విజేతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీవైపీఎం జీకే కిరణ్‌కుమార్, యూనియన్ నాయకులు జేబీ మోహన్, జీవీ కృష్ణారెడ్డి, యాకూబ్, వెంకటేశ్వర్‌రావు, విల్సన్, ఎంపీపాసినెట్, ఏవీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ప్రక్రియను శాంతియుతంగా జరుపుకోవాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త
వ్యయ ప్రయాసలకోర్చి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వహించినందుకు ఉత్సవ కమిటీలకు అన్ని వర్గాల ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రామటాకీస్ ఏరియా ఏ పవర్‌హౌస్ బస్తి, రామవరం, బూడిదగడ్డ, కూలీలైన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషాతో కలిసి కూనంనేని సందర్శించి ప్రజలకు, ఉత్సవ కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహాఅన్నదానం ప్రారంభించారు. ప్రతివీధిలో, ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుందని, ఉత్సాహంగా గణేష్ నవరాత్రి కార్యక్రమాలు జరగుతున్నా యన్నారు. దీనికి ఉత్సవ కమిటీల పాత్ర కీలకమన్నారు. అన్ని జాగ్రత్తలు పాటిస్తూ శాంతియుతంగా పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ నిమజ్జనం జరుపు కోవాల న్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు వై.శ్రీని వాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, జడల ప్రకాశ్, రమేష్ అగర్వాల్, సిహెచ్.నాగయ్య, బజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్లాబ్ పెచ్చులు పడి విద్యార్థులకు గాయాలు



నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న బొందబడి హై స్కూల్లో పాఠశాల స్లాబ్ పెచ్చులు ఊడి విద్యార్థులకు గాయాలయ్యాయి. ఉదయాన్నే పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు అజయ్, మనుబోతుల మహిధర్‌లు మెట్లు ఎక్కుతున్న క్రమంలో ఒక్కసారిగా పై పెచ్చులు ఊడి మీదపడ్డాయి.ఇద్దరికి తలకు గాయం కాగా మరొకరికి కనతకు గాయాలయ్యాయి.వీరిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా గణపయ్య నిమజ్జనం



నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాలలో వెలసిన వినాయక విగ్రహాలను బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు.పట్టణంలో ప్రతిష్టాపన చేసిన విగ్రహాలను పాకాల రోడ్డులో ఉన్న దామెర చెరువులో నిమజ్జనం చేశారు.పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్వాహకులు శింగిరికొండ మాధవ శంకర్ రజినీ గుప్తాలు,కొల్లూరి లక్ష్మీనారాయణ, చిదురాల శరత్, దొడ్డ రవీందర్, మదారపు చంద్రశేఖర్, దొడ్డ వేణు, చకిలం కృష్ణమూర్తి, మల్యాల రాజు, డాక్టర్ శీతల్‌లు పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గణపతి నిమజ్జనం వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి.వినాయక చవితి పర్వది నాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో వాడవాడన బొజ్జ గణపయ్య కొలువుదీరాడు.నవరాత్రుల పాటు భక్తులచే రోజు ఘనంగా నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు.మండల కేంద్రం గణనా థుల నిమజ్జన ఊరేగింపు వేడుకలు వైభవంగా జరిగాయి.యువతీ యువకులు కేరింతలు కొడుతూ గణపతి బప్పా మోరియా అంటూ కేరింత కొట్టారు.అనంతరం సమీపంలోని జలాశయాల్లో నిమజ్జనం చేసి బైబై గణేశా అంటూ వీడ్కోలు పలికారు.నిమజ్జన సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడేపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి శశి కుమార్ పేర్కొన్నారు.మండలంలోని రుద్రగూడెం గ్రామంలో స్వచ్ఛత కి సేవ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మల్లాడి కవిత విజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి శశి కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల్లో భాగంగా గ్రామాలలో విష జరాలు రావడం జరిగిందని ఇలాంటి వాటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆదిలోనే వైద్యాధికారులను సంప్రదించి తగు చికిత్స చేయించుకోవాలని ఆయన కోరారు.51 మందికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జి నవీన్, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి టీ పద్మనాభ స్వామి, సిబ్బంది నాగేశ్వరరావు, అనురాధ, అనిత, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## కేయూ రెండవ గేటు వద్ద కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన




ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పని చేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విధులును బహిష్కరించి యూని వర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. యూనివర్సిటీ పరిపాలన భవనం నుంచి యూని వర్శిటి రెండవ గేటు వద్దకు వెళ్లి ధర్నాచేశారు. ఈ ధర్నా నుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆర్‌డి ప్రసాద్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జరుపుల చందులాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ రఘు వర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వందనశ్రీ, కల్పన, శ్రీలత, స్వప్న, మంజుల, రాజశ్రీ, రాజేష్‌రెడ్డి, రమేష్, అమరేందర్‌రెడ్డి, శివప్రసాద్, పైసీ, రాజన్ బాబు, కుమార్, డాక్టర్ గడ్డం కృష్ణ,డా.బ్రహ్మయ్య, వాణిశ్రీ, కిషన్, సాహితి, సలోని, నీలిమ, కవిత,భాగ్యలక్ష్మీ, చంద్రశేఖర్,రుమానా, ప్రియ ఒక తరుణ్, కిరణ్,నాగయ్య నరసింహులు, రమేష్, బ్రహ్మం పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న యువరైతు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోని కొప్పూరు గ్రామంలో యువరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై సాయిబాబుకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం కొప్పూరు గ్రామానికి చెందిన దాట్ల మొగిలి చిన్న కుమారుడైన దాట్ల ప్రవీణ్ (38) తన సొంత భూమితో పాటు మరొక ఎకరంనర భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ఈ మధ్యకాలంలో తనకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయం కోసం అప్పుచేసి బావి తవ్వించగా నీళ్లు పడకపోవడంతో మరొక దగ్గర బావిని తవ్వించగా నీరు పడకపోవడంతో మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు తాగి పడిపోయి ఉండటం వల్ల వ్యవసాయ భూమి కలిగిన అల్లగొండ తిరుపతి మృతుడి సోదరుడైన రాజకుమార్‌కు చరవాణి ద్వారా సమాచారం అందించగా రాజ్ కుమార్ తిరుపతి సహాయంతో ప్రవీణ్‌ను మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా బుధవారం ఉదయం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

JAYAMUKHI COLLEGE OF PHARMACY
(Approved by PCI, Affiliated to KU) Narsampet, Warangal
Contact: 9849746969,9949424160,8801805443
SPOT ADMISSION FOR B. PHARMACY & PHARM.D-2023
The candidates desirous to seek admission under 'SPOT ADMISSION' category, shall present with all original certificates along with transfer certificate. The vacancies are to be filled with those qualified or not qualified in TSEAMCET(B) -2023 and passed in 10 + 2 examination (with group subjects as Botany, Zoology, Physics and Chemistry) are eligible for spot admissions.
Date of Spot Admissions: 29-09-2023
"The candidates admitted during institutional spot admissions are to be informed that their spot admissions are subject to ratification by the Convenor, TSEAMCET (B) - 2023 Admissions"
www.jcpn.in Sd - Principal

# నేరాలు-దారుణాలు

## పాము కాటుతో మిషన్ భగీరథ ఉద్యోగి మృతి



నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన బండి మానస(30) పాము కాటుతో మృతి చెందింది.మానస గతంలో రెవెన్యూ శాఖలో వీఆర్‌ఏగా విధులు నిర్వహించింది.ప్రభుత్వ వీఆం ఏలు పర్మినెంట్ చేయ దం ఆమెను మిషన్‌భగీరథ శాఖలోకి మార్చారు.15 రోజుల క్రితం ఇంట్లో పడుకున్న సమయంలో ఇంటి పై నుంచి పాము పక్కలో పడి కరిచింది. వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందింది.ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## జల్లిలో పోషణ మహోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తిమ్మరాయన పహాడ్ సెక్టార్ పరిధిలోని జల్లి గ్రామంలో పోషణ మాసం సందర్భంగా సెక్టార్ లెవెల్ కార్యక్రమాన్ని నిర్వహించు కోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీమం తాలు,అన్న ప్రసాన,అక్షరాభ్యాసం నిర్వహి ంచారు. వెల్ బేబీ షోకి సెంటర్లోని పిల్లలను వయసుకు తగ్గ బరువు సరైన సమయానికి ఇమ్యునైజేషన్ ఇప్పించిన పిల్లలను సెంటర్‌కు ఇద్దరినీ సెలెక్ట్ చేసుకొని ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జరిగే సతీష్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ బాలింత అంగన్వాడీ సేవలను ఉపయోగించుకుంటూ వారు అందించే భోజనాన్ని సెంటర్లోనే తినాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, వైద్యాధికారిని సరోజ, అభియాన్ కో ఆర్డినేటర్ శ్రీలత, ఏఎన్ఎం ప్రాన్సిస్కో సూపర్వైజర్ మంజుల, రాధ, డిస్ట్రిక్ట్ హబ్ హర్షిత, సుజాత, ఆశాలు , అంగన్వాడీ టీచర్స్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం హిర్యా పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ 101వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు భోగా వీరభద్రయ్య ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆ మహానుభావుడు చిత్రపటానికి పద్మశాలిలు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.నాటి బడుగు బలహీన వర్గాల కోసం సమానత్వపు సమాజం కోసం పాటుపడిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు సాగాలని వీరభద్రయ్య పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ఉడత కేదారి,క్యాతం మొగిలి, బొద్దుల నరసయ్య, వేముల రామ్మూర్తి, కొడ్లే అశోక్, ఉడత రాజు, క్యాతం శ్రీను, బొద్దుల దశరథం తదితరులు పాల్గొన్నారు.

JAYAMUKHI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Approved by PCI, Affiliated to JNTU-H) Narsampet, Warangal
Contact: 9849746969,9949424160,8801805443
SPOT ADMISSION FOR B. PHARMACY-2023
The candidates desirous to seek admission under 'SPOT ADMISSION' category, shall present with all original certificates along with transfer certificate. The vacancies are to be filled with those qualified or not qualified in TSEAMCET(B) -2023 and passed in 10 + 2 examination (with group subjects as Botany, Zoology, Physics and Chemistry) are eligible for spot admissions.
Date of Spot Admissions: 29-09-2023
"The candidates admitted during institutional spot admissions are to be informed that their spot admissions are subject to ratification by the Convenor, TSEAMCET (B) - 2023 Admissions"
www.jcpn.in Sd - Principal

# కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

-బాపూజీ జయంతి , విగ్రహ ఏర్పాటుకై భూమి పూజలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్



కాటారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, మాజీ మంత్రి వర్యులు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని జయశంకర్ భూపాల పల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రమైన గారెపల్లి ప్రధాన కూడలిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటులో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, సిఐ పొన్నమనేని రంజిత్ రావు, పద్మశాలీ సంఘం బాధ్యులు పులి అశోక్, దాసరి గట్టయ్య, మాచర్ల రాజేందర్, పల్నాటి బాలరాం, కొండా వెంకటేశ్వర్లు, కుసుమ సమ్మయ్య, అమృత సంతోష్, గాదె రమేష్, ఎలుగం సత్యనారాయణ, వలస వెంకటేశ్వర్లు, సంగెం వెంకటస్వామి, పలనాటి రాములు, దోమల సత్యనారాయణ, కనుకుట్ల శ్రీనివాస్, ఎలుగం రవి, అందె సత్యనారాయణ, మాచర్ల సత్యనారాయణ, ఎలగం రాజనారాయణ, బత్తుల శ్రీకాంతన, దోమల రాజాబాబు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా కృషి చేసిన మహనీయులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

-మల్హర్ లో ఘనంగా 108వ జయంతి వేడుకలు



మల్హర్‌రావు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తాడిచర్ల పద్మశాలి కుల సంఘం నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్, వేముల రాజమల్లు, జల్లారపు ప్రసాద్, ముడితనపెల్లి నారాయణ, ముడితనపెల్లి భూమయ్య, వేముల శంకర్, పినుమల్ల శ్రీనివాస్, బండి శేఖర్, జల్లారపు రాజేందర్, ఇప్పకాయల బాపు, జల్లారపు లింగయ్య, పినుమల్ల సది, శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో సర్వసభ్య సమావేశం



మహాముత్తారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ సోమ శాంత కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. పెట్రోల్‌పంపు నిర్మాణం కోసం భూమి సేకరణ, అర్హులైన రైతులకు రుణాల పంపిణీ వాటిని తీర్మాణం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు లింగమ్ల చిన్న రాజయ్య, ఉకంటి జయపాల్ రెడ్డి, అజ్మీరా సుజాత, కంపె రాజయ్య, సోదరి మల్లమ్మ, కొడపర్తి శ్రీశైలంచ సిఇఓ మార్క శ్రీధర్, సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం బోలపేతానికి కృషి చేయాలి

-పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి

-కాటారంలో పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం




కాటారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

సహకార సంఘం బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈసందర్భంగా సంఘం అభివృద్ధికై సమావేశంలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, డైరెక్టర్లు జక్కుల అజయ్ కుమార్, రాజు నాయక్, ఐత కృష్ణవేణి, బాసాని హిమాకర్, డిసిఓ ఆఫీస్ ఆడిటర్ రాధిక, కేడిసిసి సూపర్‌వైజర్ రాజరెడ్డి, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి, రైతులు సుధాకర్, పురుషోత్తం, సమ్మయ్య, రమేష్, అర్జయ్య, సిఇఓ ఎడ్ల సతీష్, పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో మూడవ రోజుకు చేరిన నిరాహారదీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర 12విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని తక్షణమే రెగ్యులర్‌చేయాలని లక్ష్యంతో కేయూ కాంట్రాక్టు అధ్యాపక సంఘం జేఏసీ ఆధ్వర్యంలో యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిరాహార దీక్షలు మూడవ రోజు పూర్తయ్యాయి. బుధవారం కూర్చున్న అధ్యాపకులు డాక్టర్ కర్రె సదాశివ్, డా.పుల్లరమేష్, డా.మంతిని శంకర్, డా.సురేష్ దీక్షల ప్రారంభానికి ప్రొ.వై.వెంకయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫ్‌జువాలజీ హాజరై మాట్లాడుతూ సీఎం ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ యూనివర్శిటీలను కాపాడేందుకు ప్రయత్నం చేయాలని, ఉన్నత విద్యాభివృద్ధికి యూనివర్శిటీలు ఈ అధ్యాపకుల సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు. దీక్షల ముగింపు కార్యక్రమానికి ఆదూరి సూర్యం నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేయించారు. కార్యక్రమంలో డా.పి.కరుణాకర్‌రావు, డా.మాదాసి కనక య్య, డా.బి.ప్రసాద్, డా.పి.ప్రవీణ్‌కుమార్, డా.బి.రమాదేవి, డా.కె.భాగ్యలక్ష్మీ, డా.ఈ.రాజు, డా.కె.సాయి శరణ్ పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా గణనాథుల నిమజ్జన శోభాయాత్ర

నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన సిఐ



ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని వివిధ ఆలయాల్లో మరియు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన గణనాధులు తొమ్మిది రోజులపాటు దూప, దీప నైవేద్యాలతో దిగ్విజయంతో ప్రత్యేక పూజలందుకొని బుధవారం అత్యంత శోభాయమానంగా, భక్తుల కోలాటాలు, నృత్యాలు సన్నాయి మేళాలతో కోలాహలంగా నిమజ్జన శోభా యాత్ర కొనసాగింది. అనంతరం పవిత్ర గోదావరి నది తీరమైన ముళ్ల కట్ట బ్రిడ్జి సమీపంలోని గోదావరి వద్ద పోలీసుల భారీ బందోబస్తు మధ్య భారీ క్రేన్ల సహాయంతో గణనాధుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. నిమజ్జన ఏర్పాట్లను సిఐ రాజు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, తహసీల్దార్ సంధ్యారాణి, ఎస్ఐ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, సీఆర్‌పీఎఫ్, మరియు సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్, బస్ డిపో ఏర్పాటు చేయాలి

నిరాహార దీక్ష చేపట్టిన బీజేపీ నాయకులు రామరాజు నేత

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ మండల కేంద్రంలో బస్ డిపో నిర్మాణం చేపట్టాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు నేత బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రామరాజు నేత మాట్లాడుతూ ఏటూర్‌నాగారం రెవెన్యూ డివిజన్‌కావడానికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్లే సాధ్యం కావడం లేదని అన్నారు. రెవెన్యూ డివిజన్ మరియు బస్ డిపో ఏర్పాటుతో ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్ మరియు బస్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేసి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు గండేపల్లి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు వావిలాల జనార్దన్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఈశ మహాలక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, మండల ఉపాధ్యక్షులు కర్నె సంపత్, యువ మోర్చా మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ, వట్టం అమృత, కంకణాల నిర్మల, శ్రీనివాస్, రమేష్, చంద్రారెడ్డి, వెంకన్న, కన్నాయిగూడెం యువ మోర్చా మండల అధ్యక్షులు ప్రవీణ్, బొల్లె శ్రీనివాస్, ప్రేమలత, రజని, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనర్హులనే గృహలక్ష్మీ పథకానికి ఎంపిక చేశారు

-అనర్హులను తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలి

-విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్



మల్హర్‌రావు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలో గృహలక్ష్మీ పథకం అనర్హులకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టారని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ ఆరోపించారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గృహలక్ష్మీ పథకంలో జరిగిన అక్రమాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అనర్హులను తొలగించి అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీధర్‌బాబు హయంలోనే మండలం అభివృద్ధి

-అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమా -కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



మల్హర్‌రావు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు హయంలోనే మండలంలో అభివృద్ధి పనులు జరిగాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పుట్ట మధు మాట్లాడిన మాటలు సత్యాదూరమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మల్హర్‌రావు, జడ్పీటీ కోమల-రాజిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాజమ్మ, తిరుపతి రావు, రమేష్, క్రాంతి, చంద్రయ్య, అశోక్ రావు, సమ్మయ్య, దుర్గాప్రసాద్, రమేష్, మేనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ,ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమానికి కొండా లక్ష్మణ బాపూజీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.బుధవారం హన్మకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొండా లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తొలిదశ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ బాపూజీ అని ఆయన కొని యాడారు.1969వ సంవత్స రంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలి చిన మహోనీయుడు కొండా లక్ష్మణ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో ఆ మహానీయుల ఆశయాలను కొనసాగిస్తూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హార్టి కల్చర్‌యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సుదీర్‌కుమార్,కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ట్రైనీ కలెక్టర్ శ్రద్ద అడిషనల్ కలెక్టర్ మహేందర్, కార్పొరేటర్లు పలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### గతంలో ఎన్నడులేని విధంగా డివిజన్లలో అభివృద్ధి పనులు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్

హన్మకొండ,ప్రభాతవార్త



వర్దన్నపేట నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నానని వర్దన న్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.బుధవారం గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్‌పరిధిలోని భీమారం,కోమటిపల్లితో పాటు పలు కాలనీలో రూ.10కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లు,సైడ్ డ్రైనేజీ,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ శ oకుస్దాపనలు, ప్రారం భోత్స వాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్దన్నపేట నియోజకవర్గ పరిధి లోని విలీన గ్రామాలు,కాలనీలు అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు వెచ్చించామన్నారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధం గా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తు న్నారని అన్నారు.కార్యక్రమంలో స్తానిక కార్పొ రేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు,డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్,డివిజన్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మడంలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మందాటి సుదర్శన్ రెడ్డి తండ్రి మందాటి సోమిరెడ్డి బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సరికొండ క్రిష్ణారెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల నాయకులు ఎనగందుల మురళీ, గారె భిక్షపతి, రాయపర్తి పిఏసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహమద్,కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షులు యాకయ్య, నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### భారత జాతీయ మహిళ సమాఖ్య

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

హన్మకొండ,ప్రభాతవార్త




మద్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు మేరకు రూ.3వేల అమలు చేయాలని భారత జాతీయ మహిళ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు.బుధవారం హన్మకొండలోని ఏకశిల పార్కు వద్ద మద్యాహ్న భోజన వంట కార్మికులు నిరాహార దీక్ష చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎఫ్‌డబ్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడారు.కేరళ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లుగా రోజుకు 600 రూపాయలు చెల్లించాలని సీఎం కేసీఆర్ఇచ్చిన హామీల మేరకు రూ.3వేల అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా మద్యాహ్న భోజన వర్కర్స్ ఉపాధ్యక్షురాలు గడ్డం లలిత,నైనాల విజయకవిత,అయిలయ్య,జంగం లక్ష్మి పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

-ఎర్రబెల్లి ఉషాదయాకర్

రాయపర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని కేశపురం గ్రామంలో రైతు వేదిక భవనంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నరసింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఏపిఎం కిరణ్ కుమార్, సర్పంచులు చిలుముల ఎల్లమ్మ యాకయ్య, పెండ్లి రజినిసుధాకర్, కర్ర సరితరవీందర్ రెడ్డి, బికోజి నాయక్, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు

రాయపర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వర్ధన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో వినాయకుని నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో మున్నూరు కాపు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయ కుని నిమజ్జనం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తంగెల రఘు పతి, సందీప్, సంతోష్, చందర్, రఘు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## విడుదలైన టెట్ ఫలితాలు

హన్మకొండ,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉపాద్యాయు అర్హత పరీక్ష టెట్ ఫలితాలు విడుదల అయ్యాయి.సెప్టెంబర్ 15న టెట్ పరీక్ష జరిగిన విషయం తెలిసిందే.పేపర్ 1కు2.26లక్షలయంది అభ్యర్దులు పేపర్ 2కు 1.90లక్షల మంది హాజరయ్యారు.తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్టకు హాజరైన అభ్యర్దులు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు చెక్‌చేసుకోవచ్చు.సెప్టెంబర్ 23 వరకు అభ్యంతరాలు స్వీకరించారు.బుధవారం తుది ఆన్సర్ కీతో పాటు ఫలితాలు కూడా విడుదల చేశారు.టెట్ ఫలితాలు అధికారిక వెబ్‌సైట్ అందుబాటులో ఉన్నాయి.కాగా తెలంగాణ టెట్ అర్హత కాల పరిమితి జీవిత కాలం ఉంటుంది.టెట్ పేపర్ 1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుండి ఐదో తరగతి వరకు బోదించే ఎస్జీటీ పోస్టులకు అర్హులు అవుతారు.పేపర్ 2లో ఉత్తీర్ణులైన అభ్యర్దులు 6 నుండి 8వ తరగతి వరకు బోదించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హతసాదిస్తారు.మరో వైపు తెలంగాణలో ఉపాద్యాయ నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది.

## ఓరుగల్లులో ఘనంగా నిమజ్జన వేడుకలు

### గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు

### పోయిరావయ్య గణపయ్య.. మళ్లీ ఏడు రావయ్య గణేష్

హన్మకొండ,ప్రభాతవార్త



అత్యంత భక్తిశ్రద్దలతో నవరాత్రులు ఘనంగా పూజ లందుకున్న గణనాథులు ఎట్టకేలకు గంగమ్మ ఒడిలోకి చేరాయి.ఓరుగల్లు నగరంలోని ట్రైసిటీ హన మ్కొండ, వరంగల్, కాజీపేటలో వాడవాడలో వేలసిన గణనాథు లను భక్తులు అత్యంత భక్తిశ్రద్దలతో బుధవారం పూజలు నిర్వహించి దప్పుచప్పుళ్లతో కోలాటాలతో ఘనంగా గణనాథులను నిమజ్జనం చేశారు.నగర సిపి రంగనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు,కుడా అధికారులు నిమజ్జన ప్రాంతంలో భారీ బందోబస్తుతో పాటు భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు.ఓరుగల్లునగరంలోని కోట చెరువు,చిన్న వడ్డెపెల్లి చెరువు,సిద్దేశ్వరగుండం చెరువు,బంధం చెరువుకు భక్తులు తమ గణనాథులను ఊరేగింపుగా తీసుకొచ్చి నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,జిల్లా ఉన్నత అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్‌బాపూజీ నివాళి



హన్మకొండ,ప్రభాతవార్త

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెట్ కార్పొరేట్ కార్యాలయంలో బుధ వారం కొండా లక్ష్మణ బాపూజీ జయంతి సందర్భంగా ఆ సంస్ద చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమ నేని గోపాల్‌రావు, డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రావు, గణపతి, సంద్యా రాణి,తిరుపతిరెడ్డిలు కొండా లక్ష్మణ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంస్ద చైర్మన్ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఊపిరిగా నిస్వార్దంగా గాంధేయ మార్గంలో పయనించిఅందరికి ఆదర్శంగా కొండా లక్ష్మణ బాపూజీ నిలిచారని కొనియాడారు.కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్,సిజియంలు సదర్‌లాల్, అశోక్‌కుమార్, మధుసూదన రాజు చౌహన్, కిషన్,ప్రభాకర్,రవీంద్రనాథ్,జిఎంలు,కంపెనీ కార్యదర్శి వెంక టేశం తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు జిల్లా కార్యదర్శిగా వీరస్వామి



పరకాల,ప్రభాతవార్త

మున్నూరు కాపు సంఘం హన్మకొండ జిల్లా సంయుక్త కార్యదర్శిగా పిట్ట వీరస్వామి పరకాల నియోజకవర్గ కన్వీనర్‌గా బాసాని సోమరాజు నియమించినట్లు మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు కొత్త దశరథం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పిట్ట వీరస్వామి మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన జిల్లా అధ్యక్షుడు దశరథం,మున్నూరు కాపు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాపులందరూ సమిష్టిగా ఉండాలని రాజకీయంగా విద్యాపరంగా అన్ని ప్రభుత్వ పథకాలు ఉండాలన్న అందరం ఐక్యంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జనాభాలో 18శాతం పైగా మున్నూరు కాపులుఉన్న ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు,సౌకర్యాలు అందడం లేదన్నారు.జనాభా దామాషా ప్రకారం కావల్సిన దరిచేరడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పని చేస్తామన్నారు.సంఘ అభివృద్ధి కోసం తోడ్పడుతామని

# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడుదామని ఏఐఎఫ్‌టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని లోకల్ హమాలీ జనార్ధన్ కూటు, నిన్న ఎంజెఆర్ రైస్ హమాలీ, గోపికృష్ణ ఇండస్ట్రీస్, మిల్ అండ్ మాలీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీలు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మోడెం మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ సంవత్సరములుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడులను తీసుకువచ్చింది. దీని ఫలితంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులు హరింబడతాయి. దీనితో బిజెపి సర్కార్ బహుళ జాతి కంపెనీలతో మిలాకతు ఐ దేశంలోని కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి కార్మిక చట్టాల సవరణకు పూనుకున్నది. అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కోట్లాది మంది కార్మికుల శ్రమను దోచుకొనుటకు ఉపయోగపడుతుంది. వారికి కనీస వేతనాలు అందక, పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పేరగకపోవడంతో నిత్యం పేదరికంతో, దారిద్రంతో వారి కుటుంబాలు అర్థాకళితో అలమటిస్తున్నారు. ఆ కార్మికులకు, వారి పిల్లలకు కనీస విద్య, వైద్య పాలకులు అందించలేకపోతున్నారని అన్నారు. అక్టోబర్ 31, నవంబర్ 1తేదీలలో వరంగల్లో జరుగు ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర మహాజభలకు కార్మిక వర్గం అధిక



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయావలసినదిగా కార్మిక వర్గానికి పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రుద్రారపు ఎల్లన్న, రొట్టే శ్రీనివాస్, మెరుగు జనార్ధన్, గడ్డం శ్రీనివాస్, బాబన్న, సాంబయ్య, దేవన్న, రవి, సదానందం, శ్రీనివాస్, వెంకన్న, రమేష్, యాకన్న, శంకర్, లక్ష్మి, రాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు వెంటనే పరహారం అందించాలి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం ప్రారంభంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన అసలైన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట నష్టపరిహారం అందించే విషయంలో ఆధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులకు మాత్రమే చెక్కులు అందించారు తప్ప అసలైన రైతులకు



చెక్కులు అందించకపోవడం శోచనీయమన్నారు. దీనిపై రైతులు అధికారులను నిలదీస్తే వారు సైతం స్పందించకపోవడం రైతులకు ఇబ్బంది పెట్టడమే అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై అధికార పార్టీ కార్యకర్తలకు నాయకులకు చెక్కులు వచ్చేవిధంగా చేయడం ప్రజలు గమనిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ సంఘటనపై రైతులు ప్రభుత్వంపై వ్యతిరేకత చైపడంతో అధికార పార్టీ నాయకులు మరోమారు మోసపూరితంగా నమ్మించే విధంగా రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న సాధారణ ఎన్నికల ముందు ఈ పరిహారం చెక్కులు పంచి లబ్ధి పొందాలని అధికార పార్టీ నాయకులు చూడడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా పంట నష్టపోయిన రైతులను వెంటనే గుర్తించి పారదర్శకతతో పరిహారం అందించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.





# నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించినారు. అంగన్వాడీ చిన్నారులు ఘనంగా స్వాగతం పలికారు. పోషణ మాసం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అన్నప్రాసన చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్ర పరిధిలోని గడ్డం సాక్షిత్, లోలావత్ అశ్విత్‌లకు హెల్త్ చైల్డ్ సర్టిఫికేట్లు కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీకిషన్, స్థానిక కౌన్సిలర్, ఏఎల్ఎంఎస్‌సి కమిటీ చైర్మన్ రుద్ర మల్లీశ్వరి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ శారద, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీకిషన్, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఎమ్మార్వో విశ్వరప్రసాద్, ఎంఈఓ రత్నమాల, కాంప్లెక్స్ హెచ్‌ఎం సారయ్య, సూపర్వైజర్ ఝాన్సీ, మాజీ వార్డ్ మెంబర్ తక్కళ్లపల్లి ఉమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, అంగన్వాడీ టీచర్ నల్లా భారతి, గౌసియా, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, ఆయా సునీత, ఆశ రమ, ఏఎల్ఎంఎస్‌సి సభ్యులు గడ్డం భవాని, చార్ల మౌనిక, శంకేషి అనిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు గౌడ బంద్ ప్రకటించాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు 10 లక్షలతో కూడిన గౌడ బంద్ పథకాన్ని అమలు చేసి గౌడ సోదరులను ఆర్థికంగా ఆదుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బుధవారం మోకుదెబ్బ మండల అధ్యక్షుడు పెరమండ్ల రాజకుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 60 లక్షల జనాభా కలిగిన గౌడ కులస్థులకు రాజకీయ అవకాశాలు కల్పించడంతో పాటు ఆర్థిక స్వాలంబన కల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉన్న గౌడ కులస్తులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల రూపాయల పరిహారం అందించాలని దీనికి సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. సొసైటీకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని 18 సంవత్సరాలు నిండిన గౌడ యువతకు గీత కార్మిక సభ్యత్వం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు-. అనంతరం నందిగామ గ్రామానికి చెందిన జూలూరి నరేష్ గౌడ్‌ను జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకన్న గౌడ్, మంజుల రాజేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు రామగోని సుధాకర్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్ చెడలో మహా అన్నదాన కార్యక్రమం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రులను పురష్కరించుకొని స్థానిక యువకుల ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానానికి గ్రామస్తులు తరలివచ్చారు. ఇందుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పుల్సే చాలా పేట ఎస్ఐ మహేందర్ గణనాథుడికి పూజ నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. అలాగే యువకులు ఎస్ఐకి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోటి పావని రమేష్, ఉప సర్పంచ్ వీరన్న నాయక్, యువకులు పులిసేరు రాజేందర్, ఒంటరి అశోక్, పడిదం సునీల్, ప్రదీప్, రాజు, శ్రీకాంత్, హరికృష్ణ, నగేష్. వసంత, రాధా, సరోజన, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చులు ఊడుతున్న సర్కార్ బడి ప్రాణ భయంలో విద్యార్థుల చదువులు



**నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని మోడల్ స్కూల్ బొందబడి స్కూలు శిథిలావస్థకు చేరడంతో స్లాపు పై కప్పు సీలింగ్ నుంచి సిమెంట్ హెచ్చులు ఊడి విద్యార్థుల మీద పడడంతో విద్యార్థులు గాయాలపాలు అయ్యారని ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం బొందబడి స్కూల్లో హెచ్చులూడి మీదపడ్డ విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ బడులపై సవతి తల్లి ప్రేమ అవలంభిస్తుందని మన ఊరు మన బడి పథకంలో 7289 కోట్లు నీళ్లపాలైనవని కేవలం కమిషన్ల కోసమే ఈ పథకం రాష్ట్రంలో కొనసాగుతుందని నర్సంపేట నియోజకవర్గ సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యాభోధన మెరుగైన మౌళిక వసతుల కల్పన కాకుండా కేవలం గోడలకు రంగులు వేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలకు మరమ్మత్తులు చేయకపోవడంతో నేడు బొందబడి పాఠశాలలో అజయ్, మహేందర్ 7వ తరగతి విద్యార్థులకు స్లాబ్‌పై కప్పు హెచ్చులు ఊడి మీద పడడంతో గాయాలపాలయ్యారని, మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే చొవవచూపి గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నాణ్యమైన ప్రాథమిక విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మార్చిందని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో రాసమల్ల బాలు, భూక్య సురేష్, సంతోష్, సందీప్ పాల్గొన్నారు.

# గౌడ సంఘం అధ్యక్షులుగా భాస్కర్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**





మండలంలోని జల్లి గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గంధం భాస్కర్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులు కొంకల బాబు, ప్రధాన కార్యదర్శి అంబాల క్రాంతికుమార్, కమిటీ మెంబర్స్ అంబాల శ్రీనివాస్, మెరుగు రాజు, దొనికల భాస్కర్, వర్ధెల్లి రామకృష్ణ, ఎలకంటి కృష్ణ, అంబాల కుమారస్వామి, పులి వీరాస్వామి ఉండగా సలహాదారులుగా మెరుగు బాబు, అంబాల రవిలు ఉన్నారు.

# ఒత్తిడిని జయిస్తేనే ఉత్తమ ఫలితాలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని ఒత్తిడిని జయిస్తే 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా బాలిక విద్యాభివృద్ధి అధికారి కొల్లూరి ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని పక్కన పెట్టి ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఫలితాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. కాగా నవంబర్ నుంచే 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వత రమణారావు, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, వేముల మమత, ఏ ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఆమంచ రవికుమార్, కె.మాధవి, టి.మురళీ, కె,మోహన్ రావు, ఓ.కృష్ణ, క్రాఫ్ట్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.



### కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ..

# ములుగులో మరింత బలపడుతున్న బిఆర్ఎస్

ములుగు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఏటూరునాగారం కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు నియామకమైనప్పటి నుండి జిల్లాలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ మరింత బలపడుతుంది. ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని పార్టీ అధిష్ఠానం బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించగా ఆమెను ఎలాగైనా గెలిపించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ములుగు జిల్లాలో ఉన్న నాయకులను, ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను తనదైన శైలిలో సమన్వయ పరుస్తూ, అందరికీ నేనున్నాను అనే భరోసా ఇస్తూ పార్టీలో ప్రతి ఒక్కరిని క్రియాశీలం చేస్తున్నారు. ఆయన జిల్లా పార్టీ అధ్యక్షులు అయిన తరువాత ఆయనపై ఉన్న నమ్మకంతో పలువురు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. బడే నాగజ్యోతిని వెంటబెట్టుకొని జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రతి రోజు తిరుగుతూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తున్నారు. ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దివంగత నాయకులు కుసుమ జగదీశ్వర్ మరణానంతరం క్యాడర్‌లో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన లోటును భర్తీ చేసేందుకు కాకుల మర్రి లక్ష్మణ్ రావును బిఆర్ఎస్ అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ క్రమంలో జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు గాను, కొత్త క్యాడర్‌కు, గతంలో ఉన్న పాత క్యాడర్‌కు సైతం ఫోన్‌లు చేస్తూ, అవసరమైతే వారిని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ములుగు జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి పెట్టి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే మల్లంపల్లి ప్రజల ఆకాంక్షను జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతితో కలిసి కేటీఆర్, మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల దృష్టి కి తీసుకుపోయి మండలం ఏర్పాటు జరిగేలా పాటుపడ్డారు. అలాగే రామప్ప ముంపు గ్రామాలు, పంట పొలాల సమస్య, రామప్ప మత్తడి నీటి తో మోరంచల వెంట ఉన్న పొలాలు నీట మునిగి రైతులు నష్టపోతున్న సమస్య, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన సమస్యలతో పాటు జిల్లాలో రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. గత పదిరోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ కార్యకర్తలను, నాయకులను కలుస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకోవాలని కోరుతున్నారు. ములుగు జిల్లాలో కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకుపోవాలని, ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలే నాగజ్యోతిని గెలిపిస్తాయని కాకుల మర్రి లక్ష్మణ్ రావు పలుచోట్ల ఏర్పాటు చేసిన సమావేశాల్లో పేర్కొంటున్నారు. జిల్లాను అభివృద్ధి చేయడంలోనే భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ములుగుకు వచ్చి మెడికల్ కళాశాల, విద్యుత్ సబ్ స్టేషన్‌లతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



## ములుగు వార్త

### కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

#### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క



ములుగు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : ములుగు మండలం రామచం ద్రాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ములుగు క్యాంపు ఆఫీస్‌లో ఎమ్మెల్యే సీతక్క ప్రతాప్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నాగం యుగెందర్ రెడ్డిలతో పాటు పలువురికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా నాయకులు వంగ రవియాదవ్, ఎండీ చాంద్ పాషా, చింతనిప్పుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మండలంలోని రొయ్యూరు పిహెచ్‌సి పరిధిలో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు బొగ్గం సరిత మాట్లాడుతూ.. 32 సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో, మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 27వేల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు ప్రారంభం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన, అనేక కార్యక్రమాలలో సర్వేలు నిర్వహించి, ఆన్లైన్ చేయడం జరిగింది. ఆశా వర్కర్ల 18 రకాల డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ, మాధవి, వినోద, జి.నాగమణి, విజయలక్ష్మి, కాసింబి తదితరులు పాల్గొన్నారు.

### తక్షణమే ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

మంగపేట రూరల్ ప్రభాతవార్త: క్షేత్రస్థాయిలో గ్రామాల్లో నిరంతరం అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తున్న ఆశాలకు తక్షణమే పనిని బట్టి పారితోష్కాల పద్ధతిని రద్దు చేస్తూ తక్షణమే కనీస వేతన అమలు చేయాలని, ఆశ వర్కర్ల మద్దతులో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. మంగపేట మండలం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడవరోజు సమ్మె మద్దతుకి హాజరై మాట్లాడుతూ.. సమయం సందర్భం లేకుండా నిరంతరం ఆరోగ్య తెలంగాణ కోసం పని చేస్తున్న ఆశలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశలకు 30 మార్కులు కల్పించాలని, 32 రకాల రిజిస్టర్లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఆశలకు కల్పించాలని అన్నారు. కనీస వేతనం, ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నాగమణి, ఉపాధ్యక్షురాలు కే.రమాదేవి, కోశాధికారి బి.సుజాత, వజ్రమ్మ, ఏ.సాంబలక్ష్మి, ఎస్.శ్రీలత, ఈ.సుశీల, వి.నాగమణి, టి.యజ్ఞమ్మ, సిహెచ్.సుగుణ తదితరులు పాల్గొన్నారు.



### అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

తాడ్వాయి ప్రభాతవార్త: జెడ్పీఎస్ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో 2005-2006 పదవ తరగతి క్లాస్ మెట్ అయిన తాటికొండ శారదా సోదరుడు తాటికొండ సాంభమూర్తి గత 2 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రెండు కాళ్ళు కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకొని ప్లాస్టిక్ కాళ్లు పెట్టుకోవడానికి తమ వంతుగా రూ.6600 డబ్బులు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారు సాంబయ్య, ఠాకూర్ సురేందర్ సింగ్, నూనె రాజు, దాసరి ప్రవీణ్‌కుమార్, రేగా భార్గవ్, తుమ్మల రాజేందర్, కోర్నిబెల్లి సేనాపతి, బైరి అభిలాష్ నాయుడు, చౌగాని వెంకటేష్, తాటికొండ రమణాచారి, మంతెన చిరంజీవి, గుంపుల శ్రీనివాస్, కొత్త ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ పార్టీలో చేరిన సర్పంచ్ వటం సావిత్రి బాలరాజు

తాడ్వాయి ప్రభాతవార్త: తాడ్వాయి మండలం అంకంపెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ వటం సావిత్రి బాలరాజు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ సంక్షేమ పథ కాలకు పోడు భూములకు పట్టాలు ఇజారు తదితర సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలోజెడ్పీ చైర్పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుల మల్లయ్య, బీరెల్లి సర్పంచ్ బాజి చంద్రం, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, తాడ్వాయి వైస్ ప్రెసిడెంట్ చల్ల రజనీకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రేఖ నరసయ్య, న్యూ శక్తి రమేష్, పైడిపల్లి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### అభివృద్ధికి ఆమడ దూరంలో కన్నాయిగూడెం మండలం

#### -తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

కన్నాయిగూడెం ప్రభాతవార్త: బుధవారం తెలంగాణ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ కన్నాయిగూడెం మండలంలో పర్యటించారు. అనంతరం మండలంలోని బారాస నాయకులు ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నాయి గూడెం మండలంలోని ప్రజలు బారాస పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని అధిక మెజార్టీతో గెలుపించుకోవాలని అన్నారు. మండలంలో 5సంవత్సరాలు అభివృద్ధి లేకుండా పోయిందని అన్నారు. బారాస ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని అనేక అభివృద్ధి చేస్తున్న తీరును ప్రజలు గమనించి అత్యధిక మెజార్టీతో బారాస అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు రైతుబందు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, బారాస మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, ఉప అధ్యక్షుడు చిలుములు రాంబాబు, ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మా ఊరి వెంకటయ్య, మండల సీనియర్ నాయకుడు మల్లారెడ్డి, చిన్ని కృష్ణ, గ్రామ అధ్యక్షులు సుధాకర్, రాంబాబు, అలం రాంబాబు, బిక్షపతి రవీందర్, ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి



తాడ్వాయి ప్రభాతవార్త: తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మూడవ రోజు జరిగే నిరవధిక సమ్మెకు పాల్గొని వారు మాట్లాడుతూ.. ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అనేక సంవత్సరాలుగా జీపు జాతాలు, పాదయాత్రలు, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, కమిషనరేట్ ముందు ధర్నాలు చేసి మా యొక్క కోరికలు పరిష్కరించమని, ఎన్ని రకాల నిరసనలు ఎన్నో విన్నపాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ సలహాలు, సూచనలు ఇస్తూ పరిష్కార మార్గం చూపిస్తూ గ్రామస్థాయిలో అతి తక్కువ వేతనంతో కరోనా సమయంలో తల్లికి కొడుకును, కొడుకు తల్లిని కలవనివ్వకుండా పెట్టిన సమయంలో ఉద్యోగ ధర్మాన్ని పాటించడం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తే కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని డబ్ల్యూహెచ్‌ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డులు కూడా ప్రకటిస్తే రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రికి, మంత్రులకు మా సేవలు గుర్తుకు రావడం లేదా అని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.

# బడుగు, బలహీన వర్గాల కొండా లక్ష్మణ్ బాపూజీ



## మంత్రి సత్యవతి రాథోడ్

**మహబూబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రధాత కొండాలక్ష్మన్ బాపూజీ సేవలు బావితరాలకు అధించే దిశగా ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం కొండాలక్ష్మన్ బాపూజీ 108వ జయంతిని పురష్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలోని స్టేట్ చాంబర్‌లో చిత్రపటానికి జిల్లా కలెక్టర్ శశాంక ప్రజాప్రతినిదులతో కలిసి మంత్రి పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోదుడు, తెలంగాణ పోరాట యోదుడు కొండాలక్ష్మన్ బాపూజీ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొంరయ్యల జయంతిని వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. పదవులు శాశ్వతం కాదని, తెలంగాణ ఏర్పాటే ముఖ్యమని తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదులుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శశాంక, జడ్పి చైర్మెన్ అంగోతు బిందు, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మెన్ పాల్వాయి రాంమోహాన్‌రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి నరసింహాస్వామి, కార్పొరేటర్లు మార్నేని వెంకన్నతోపాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు వేల మెజార్టీ ఇస్తే అభివృద్ధి లేదంటుండు..

### మంత్రి, స్పీకర్‌లుగా ఉన్నా అభివృద్ధి పనులు చేయలే..

### పవర్ ప్లాంట్‌ను చెల్పూర్‌కు తరలించి అన్యాయం చేసిండ్లు

### సొంత మండలాలన్నే పట్టించుకోని ఎమ్మెల్యే కుటుంబం

### సమాజానికి సేవ చేస్తుంటే బదనాం చేస్తూ హింస పెడ్తుండ్లు

### ప్రజా ఆశీర్వా పాదయాత్రలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



**కాటారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలకు కాటారం మండల ప్రజలు నాలుగు వేల మెజార్టీ ఇస్తే ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటే మా ప్రభుత్వం లేదని సమాధానం చెబుతున్నాడని, ప్రభుత్వం లేదని దాటేసి నాయకుడికి మోజార్టీ ఇచ్చి గెలిపించడం ఎందుకని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ప్రశ్నించారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మూడోరోజు బుధవారం కాటారం మండలంలో భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌తో కలిసి ఆయన కొనసాగించారు. గంగారం నుంచి పాదయాత్రగా బయలు దేరిన పుట్ట మధూకర్ దేవరాంపల్లి, శంకరాంపల్లి, ధన్వాడ గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ధన్వాడ గ్రామానికి చెందిన మనోజ్ఞ అనే చిన్నారి తన కిడ్డీబ్యాంకు నుంచి ఎన్నికల ఖర్చు కోసం రూ.1116లు అందజేశారు. కాటారం మండలానికి చేరుకున్న జడ్పీ ఛైర్మన్‌కు మండల ప్రజలు డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలుకగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహన్ని ఆవిష్కరించారు. అనంతరం కాటారం ప్రధాన కూడలిలలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాటారం మండల ప్రజలు ఒక్క కుటుంబానికే మెజార్టీ ఇస్తూ వస్తున్నారనీ ఆయన అన్నారు. మండల ప్రజలు ఇచ్చే మెజార్టీ మూలంగా ఎతంమంది ఇబ్బందులకు గురవుతున్నారో ఆలోచన చేయాలన్నారు. మెజార్టీ ఇచ్చి గెలిపించిన మండలంతో పాటు మిగతా మండలాలు చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి గెలిపిస్తే మంత్రులుగా, స్పీకర్‌లుగా ఉంటూ ఈప్రాంతానికి చేసిందేమీ లేదని, ఏఒక్క అభివృద్ధి పని చేయలేదని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనులు చేయకపోగా ఈప్రాంత నిరుద్యోగులకు అన్యాయం చేశారని ఆయన వివరించారు. కాటారం మండలానికి జెన్‌కో పవర్‌ప్లాంట్ మంజూరైతే ఆనాడు మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆప్లాంట్‌ను చెల్పూర్‌కు తరలించి ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. కాటారం మండలంలో వందలాది ఎకరాలు భూములు ఉన్నా ఇక్కడ ప్లాంట్ పెడితే తనకు నష్టమేనని భావించి చెల్పూర్‌లె ఏర్పాటు చేయించారని ఆయన స్పష్టం చేశారు. చెల్పూర్‌లో పవర్ ప్లాంట్ పెడితే ఇక్కడి నుంచే నీళ్లు వెళ్తున్నాయని, ఈప్రాంత అభివృద్ధి గురించి ఆనాడు వాళ్లు ఆలోచన చేసి ఉంటే ఇక్కడి వందలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించేవి కావా ఆని అన్నారు. ఆకుటుంబానికి ఈప్రాంతంపై ప్రేమ లేదని, ఇక్కడి వాళ్లు ఎదుగాలనే ఆలోచన, తపన లేదనే విషయాన్ని ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. 40ఏండ్ల క్రితం ఆంధ్రాప్రాంతం నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన పత్తిపాటి సూర్యనారాయణ కుటుంబం ఇక్కడ పంటలు సాగు చేసి అభివృద్ధిలోకి వచ్చారని, బాగా సంపాదించుకొని వెళ్లినా ఈప్రాంతాన్ని మరచిపోలేదన్నారు. గత కొద్ది రోజుల క్రితం మనకు అన్నం పెట్టిన ఊరిని మర్చిపోవద్దని ఇక్కడ ఆసుపత్రిని నిర్మించి ఇచ్చారని, 50లక్షల వ్యయంతో వెంటిలేషన్ సౌకర్యాన్ని కల్పించారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా బెల్లంపల్లికి చెందిన ముగ్గురు అన్మదమ్ములు విదేశాలకు వెళ్లి బాగా సంపాదించుకుని తమ సొంతూరిపై మమకారం అక్కడ ఉద్యోగాలు వదిలి యువతకు ఉపాధి కల్పించేలా కంప్యూటర్ ఇన్‌స్ట్యూట్‌ను ఏర్పాటు చేశారన్నారు. భార్యభర్తలు కలిసి కంప్యూటర్ ఇనిస్ట్యూట్‌ను పెట్టి సుమారు 200మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మన ఓట్లతో అధికారం, పదవులు పొంది అమెరికాకు పోయి ఆస్తులు కూడబెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఏనాడైనా సొంత ఊరు, మండల అభివృద్ధికి ఏదైనా సాయం చేశారో ఆలోచన చేయాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోపసం మాత్రం మనం కావాలే కానీ మన ఆకలి, కష్టాలు వాళ్లకు అవసరం లేదన్నారు. కాటారం మండలంలోని బయ్యారం వద్ద ఇన్నేళ్లకు బ్రిడ్జి నిర్మాణం జరుగడం ఎవరికి అనమానమో ఆలోచించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనా తర్వాతనే బయ్యారం, అంకుషాపూర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశామన్నారు. గత ఎనిక్రల్లో తనకు మెజార్టీ ఇవ్వకపోయినా కాటారం మండల ప్రజలపై చిన్నచూపు చూడలేదని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఆగిపోలేదని, తన సేవలను ఆపలేదన్నారు. మహదేవపూర్ నుంచి భూపాలపల్లి వరకు నేషన్ హైవేను తీసుకుచ్చిన చరిత్ర తమదేనని, పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి తరహలోనే పెద్దపల్లి నుంచి కాటారం వరకు ప్రధాన రహదారి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు చెప్పారు. సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుకు భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ రూ.30లక్షలు కేటాయించిందని, ఇలా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నా ప్రజలకు మాత్రం అర్ధం కావడం లేదన్నారు. మంథనిని ఎలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామో అదేరీతిలో కాటారం మండలాన్ని అభివృద్ధి చేయాలనే తపన పడుతున్నామని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయినా తర్వాత సిఎం కేసీఆర్ ఈప్రాంతంపై గొప్పగా ఆలోచన చేసిన తనకు జడ్పీ ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు అప్పగించారని, అలా సిఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం మూలంగానే ఈనాడు ఇంత అభివృద్ధి జరగుతుందన్నారు. తాను ఈప్రాంతంలో కూడా అభివృద్ధి జరగాలని జడ్పీ ఛైర్‌ఫర్సన్‌గా జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌కు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. మహనీయుల చరిత్రను చాటిచెప్పాలని నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలరు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వందల ఏండ్ల క్రితమే మన గురించి మన భవిష్యత్ తరాల గురించి ఆలోచన చేసి వారి జీవితాలు, ప్రాణాలు త్యాగం చేసిన వాళ్లే మహనీయులని గుర్తించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గొప్పగొప్ప కార్యక్రమాలు చేపడుతామని, గతంలో మాదిరిగా సాముహిక వివాహలు జరిపిస్తామని, హైదరాబాద్‌లో రెండు వసతి గృహాలు ఏర్పాటు చేసి పేదబిడ్డల ఉన్నత చదువులకు రూపాయి ఖర్చు లేకుండా వసతి కల్పిస్తానని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరీ చేసి తామే స్వయంగా గృహ ప్రవేశాలు చేయిస్తామని హామీ ఇచ్చారు. పని చేసే నాయకుడు ఎవరు అబద్దాలతో ఓట్ల కోసం మాయమాటలు చెప్పే నాయకులు ఎవరో ప్రజలు ఆలోచన చేసి మంథని నియోజకవర్గానికి వెలుగులు వచ్చేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, కర్రు నాగయ్య, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ మమత, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, భూపెల్లి రాజు, జోడు శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, రామిళ్ల కిరణ్, కేదారి గీత, సౌజన్య రెడ్డి, శ్రీలక్ష్మి చౌదరి, ఎలుబాక సుజాత, ఆయా విభాగాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నర్సంపేటకు రానున్న హరీష్‌రావు

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు నేడు నర్సంపేట పట్టణానికి వస్తున్నందున జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు అయినందున శంకుస్థాపన కోసం వస్తున్న అదేవిధంగా పలు అభివృద్ధి పనులకు కూడా ప్రారంభించనున్నందున కలెక్టర్ హెలిప్యాడ్, సభ నిర్వహించే స్థలాన్ని పరిశీలించారు. ఆమెతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు ఏసీపి తిరుమల్ రావు ఉన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి..

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



**జఫర్‌గడ్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలకేంద్రంలోని రామాలయం వద్ద పార్టీ గ్రామ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా సుమారు వందమంది కార్యకర్తలు ఇతర పార్టీనుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామ గ్రామాన ఉన్న సమస్యలు తెలిసిన నేను వాటన్నింటిని పరిష్కరించి అభివృద్ధిలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచుతానని తెలిపారు. గతంలో కూడా జఫర్‌గడ్ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. అనేక గ్రామాలలో డబుల్‌రోడ్డు మంజూరు చేసుకోవాల్సిన అవసరం ఉందని, మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకుని మండలకేంద్రాన్ని అభివృద్ధి చేసుకుందామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మండలకేంద్రం నుంచి జనగామ, నెల్లుట్ల గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరు చేసుకుందామని జిల్లాకేంద్రానికి హైదరాబాద్ వెళ్లడానికి అణుకువగా ఉంటుందని తెలిపారు.

నెలరోజుల్లో మండలకేంద్రానికి బ్యాంక్ ఆఫ్ బరోడాను తీసుకొస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుచుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈసారి అవకాశం ఇస్తే అభివృద్ధిలో ముందువరుసలో ఉంచుతానన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ అన్నం బ్రహ్మరెడ్డి, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ తీగల కరుణాకర్‌రావు, కుల్లా మోహన్‌రావు, రాజేష్‌నాయక్, యాదగిరి, సుధాకర్, బాబు, అయోధ్య, ఎంపీటీసీలు స్రవంతి, రజిత సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఆత్మీయ కలయిక

### బస్వరాజు కుమార్ తేనేటి విందుకు తూర్పు ఎమ్మెల్యే

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 27 ప్రభాత వార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో అందరి మద్దతును కూడగట్టుకుంటూ సమన్వయంతో తనదైన శైలిలో ఎమ్మెల్యే నరేందర్ ముందుకు దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో బుధవారం ఎమ్మెల్సి బస్వరాజు సారయ్య సోదరుడు రిటైర్డు డిఇ సీనియర్ నాయకులు బస్వరాజు పెద్ద కుమార్ నివాసంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తేనేటి విందుకు హాజరై ఆత్మీయంగా కాసేపు ముచ్చటించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బస్వరాజు చిన్న కుమారస్వామి, బస్వరాజు శిరీషశ్రీమాన్, డాక్టర్ నర్సింగరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

### నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ రిజ్వాన్ బాషా

### చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద ఏర్పాట్ల పరిశీలన

### కమిషనర్‌తో కలిసి వినాయకున్ని నిమజ్జనం చేసిన మేయర్



**పోచమ్మమైదాన్, ప్రభాతవార్త**

గణేష్ నిమజ్జనానికి పక్కబ్బందీగా ఏర్పాట్లు చేశామని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం సాయంత్రం మేయర్ సుధారాణి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి జిడబ్ల్యుఎంసి పరిధిలోని 13వ డివిజన్ చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పూర్తిగా బల్దియా ఆధ్వర్యంలో గ్రేటర్ పరిధిలోని 24 ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శానిటేషన్, తగినంత లైటింగ్, అప్రోజ్ రోడ్ల మరమ్మతులు, మంచినీటి సౌకర్యం, బారికేడ్లు ఏర్పాట్లు, 24 క్రేన్లతో ఈ విన్యూతంగా 2 హైడ్రాలిక్ యంత్రాల ద్వారా నేరుగా వినాయకులను నిమజ్జనం చేయడానికి ఏర్పాటు చేశామని తెలిపారు. కమిషనర్‌తో పాటు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం బల్దియా కమిషనర్, ఉప మేయర్, స్థానిక కార్పొరేటర్, భక్తులతో కలిసి మేయర్ వినాయకున్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఇఇ సంజయ్ కుమార్, బల్దియా ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రశాంత వాతావరణంలో గంగమ్మ ఒడిలోకి గణపయ్యలు

### చిన్నవడ్డేపల్లి చెరువుకు పోటెత్తిన గణనాథులు

### గణపయ్యను నిమజ్జనం చేసిన ఎమ్మెల్యే దంపతులు



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

అంగరంగ వైభవంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు ప్రశాంత వాతావరణంలో గంగమ్మ ఒడిలోకి చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే న్ననపునేని నరేందర్ దంపతులు దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువులో మొదటి గణనాథుని నిమజ్జనం చేసి నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథున్ని పది సంవత్సరాలుగా ఆనవాయితీగా తాను చిన్నవడ్డేపల్లి చెరువులో మొదట నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, విద్యుత్, జిడబ్ల్యు ఎంసి అన్ని శాఖల అధికారులను సమన్వయ పరిచామన్నారు. నియోజకవర్గంలో 800 పైగా గణనాథులు కొలువు దీరాయని, ప్రశాంత వాతావరణంలో నిబంధనలు పాటిస్తూ నిమజ్జనం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువుకు గణనాథులు పోటెత్తాయి. గంగమ్మ ఒడిలోకి చేరే దృశ్యాలను వీక్షించడానికి నగర ప్రజలు తరలి పెద్దఎత్తున వచ్చారు.

## యూనియన్ బ్యాంక్ సేవలపై రైతులకు అవగాహన

### ముఖ్య అతిథిగా హాజరైన డిజిఎం పలుగుల సత్యం

### వేలేరులో బ్రాంచ్ ప్రారంబించాలని వినతి

**వేలేరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై రైతులకు అవగాహన సదస్సును మండల కేంద్రం వేలేరు లోని రెడ్డి కమ్యూనిటీ హాల్లో బుధవారం నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాజీపేట బ్రాంచ్ మేనేజర్ చిలుక సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన రైతు మేళాకు ముఖ్యఅతిథిగా డిజిఎం పలుగుల సత్యం, నోడల్ ఆఫీసర్ జీవన్ కుమార్, ఆర్డీఓ జ్ఞానేశ్వర్, రామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోనే ఐదవ అతిపెద్ద బ్యాంకుగా నిలిచిందని తెలియజేశారు. రైతు మేళ అంటే క్రాపన లోన్ మాత్రమే కాదని బంగారు ఆభరణాలపై కోటి రూపాయల వరకు రుణం, చదువు రుణం, ఇతరత్రా వ్యాపార రుణాలు చౌకైన వడ్డీరేట్లతో రైతులు పొందగలరని వివరించారు. బ్యాంకులో ఖాత ఉన్న లేకున్నా బంగారు ఆభరణాలపై లోన్ 15 నిమిషాల్లో ఇవ్వబడుతుందని గ్రామం నుండి కాజీపేట్ వెళ్లేందుకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉన్న కారణంగా గ్రామ రైతులు, ప్రజలు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం వేలేరులో యూనియన్ బ్యాంక్ శాఖ నెంకొల్పాలని డీజీఎం పలుగుల సత్యంకు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే శాఖ ప్రారంభించేందుకు కృషి చేస్తానని, వెంటనే కొంతమంది రైతులకు క్రాప్ లోన్, మార్ట్గేజ్ లోన్లు శాంక్షన్ చేశారు. ఈ సమావేశం విజయవంతం చేయడంలోకృషి చేసిన వెన్నం సంతోష్ రెడ్డికి బ్యాంక్ అధికారులు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వేలేరు గ్రామ సర్పంచ్ మాధవరెడ్డి, మల్లికుదుర్ల సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, రెడ్డి సంఘం అధ్యక్షులు పిన్నింటి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు కుద్రు దేవిరెడ్డి, వడ్లకిండ రమేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## వెళ్ళిరా గణపయ్య మళ్ళిరావయ్య

### ఎస్ఐ డి.హరిత పర్యవేక్షణలో ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు

**వేలేరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రమాన అత్యంత భక్తి శ్రద్ధలతో వాడవాడలా పూజలు అందుకున్న గణపయ్యను కమిటీలు సభ్యులు ఉత్సాహంగా ఊరేగించారు. శోభాయమానంగా గణనాథులు గ్రామ పురవీధుల్లో భక్తులను కనువిందు చేశాయి. గణపతులు ఒకటి తర్వాత ఒకటి చెరువుల వద్ద కన్నుల పండుగగా నిమజ్జనం అమ్యాయి. వేలేరు ఎస్ఐ డి హరిత పర్మవేక్షణలో పోలీస్ సిబ్బంది పకడ్బందీ ఏర్పాట్లు చేయగా గణేష్ ఉత్స న కమిటీలు తమ గణనాథుని విగ్రహాలను శోభాయాత్ర అనంతరం నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మన్ బాపూజీకి ఘనంగా జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ముల్కనూరులో తెలంగాణ బాపూజీ కొండ లక్ష్మణన జయంతి వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద కొండ లక్ష్మణ్ చిత్రపటానికి కాంగ్రెస్ కార్యకర్తలు పూలమాలవేసిన అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఆది గురువు కొండ లక్ష్యణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం తెలంగాణ సమస్యలపై తెలంగాణ ఉద్యమానికి కొండంత అండగా నిజాం అరాచకాలకు అడ్డు నిలిచి మంత్రి పదవిని కాగ్రెస్ పార్టీని వదులుకొని తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిగా తెలంగాణను సాధించేంతవరకు పోరాడిన యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదరి రవి, జేమ్స్ బొల్లంపల్లి ప్రకాష్, మాచర్ల సదానందం, తదితర కాంగ్రె కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మన్ జయంతి ఉత్సవాలు కాదు ఆశయాలు అమలు చేయాలి

### నిజాం నిరంకుశ పాలనపై పోరాటాలు చేసిన ఘనుడు

### తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాల్లో మైలు రాయి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు,

### వరంగల్ తూర్పు నాయకులు డా.వన్నాల వెంకటరమణ


**వరంగల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమ నాయకులలో నిజాం నిరంకుశ వ్యతిరేక, పోరాటం చేసిన నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, వరంగల్ తూర్పు నాయకులు డా.వన్నాల వెంకటరమణలు అన్నారు. బధవారం నగరంలోని కొత్తవాడలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మన్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా పాల్గొని సంయుక్తంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అ సందర్భంగా వారు మాట్లుడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత నిఖార్సయినా ప్రజా నాయకుడని అన్నారు. చేనేత సహకార రంగానికే కాకుండా సబ్బండ బీసీ వర్గం రాజకీయంగా ఎదగాలని కృషిచేసిన మహనీయుడని స్వాతంత్ర్యం సిద్దించ్చిందని దేశమంతటా ప్రజలు సంబరాలు చేసుకుంటున్న సమయంలో తెలంగాణ ప్రజలు నిజాం నిత్య అకృత్యాలకు లోనై ఉండటాన్ని చూసి తెలంగాణ విమోచన ఉద్యమంలో పోరాడిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి ఉత్సవాలు కాదు అయన ఆశయాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ దొర పాలనలలో మొదటగా బిసిలనే మోసం చేస్తున్నాడని రాజకీయ లబ్దికోసమే అయన ఉత్సవాలు నిర్వహిస్తున్నాడని అన్నారు. బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే దమ్ము ధైర్యమే ఉంటే కెసిఆర్ రాజకీయాల్లో వాటాను ప్రకటించాలని నిబద్ధత చాటుకోవాలని సవాలు విసిరాడు. మంది పెండ్లిల్లో మంగళహారతి పట్టినట్టు కేంద్రం ప్రకటించిన మహిళా బిల్లు విజయం తమదే అంటూ ప్రచారం చేసుకోవడం అధికార పార్టీకి సిగ్గు చేటన్నారు. నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన ఘనంత కొండా లక్ష్మన్ బాపూజీది అలాంటిది నిజాం పాలనకు సలాం కొట్టే కెసిఆర్ ప్రభుత్వం కొండా లక్ష్మన్ బాపూజీ ఉత్సవాలు నిర్వహించడం హెయమైన చర్య అన్నారు. ఆత్మ సాక్షిని చంపుకుని దొర కాళ్ల దగ్గర అధికార దాహం కోసం సలాం కొడుతూ బతికే ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు ఆత్మ వంచన చేసుకొవాలని సూచించారు. కెసిఆర్ రాజరిక పాలనలో తెలంగాలోని



బీసీలకు ఊడిగం చేయడం కావాలో రాజ్యాధికారం కావాలో ఆలోచించుకోవాలని కోరారు. కాండా లక్ష్మన్ బాపూజీ ఆశయాలు దోర పాలనలో అమలు కాలేవని బిసిలమే ఏకాదాటి పైకి వచ్చి రాజ్యాధికారం సాదించు కొవాలని బిసి సమాజానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల రంజిత్, ముంద్రాంతి వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, మాచర్ల దీన్‌దయాల్, మాచర్ల రవీందర్, చిలువేరు రాజేందర్, ఆడెపు వెంకటేష్, అల్లి అజయ్, గొండ లక్ష్మణ్, రాజు, ఉమేష్, సంపతథ్, శివప్రాసాద్ పాల్గొన్నారు.

జనగామ వార్త



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బుధవారం బీసీ అభివృద్ధి అధికారి బి.రవీందర్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోహిత్‌సింగ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, తొలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని విద్యారంగం, సమాజంలో ఉన్నత విలువలతో కూడిన జీవితం కొనసాగించేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని, ప్రస్తుతం సమాజం ఆయన జీవితం ఆదర్శప్రాయంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంకోసం 1969లో మంత్రి పదవిని సైతం వదిలేసి నిబద్ధత కలిగిన రాజకీయ వేత్తగా తెలంగాణ ఉద్యమకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని, రాష్ట్ర చేనేత సహకార రంగ అభివృద్ధికి ఎనలేని కృషిచేశాడని అన్నారు. 1942లో క్విట్




ఇండియా ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, బీసీ సంఘాల అభివృద్ధికోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి బీసీల ఆర్థికాభివృద్ధి స్కీం కింద లక్షరూపాయల పథకం మంజూరు చేయడం జరిగిందని, చేనేత రంగ అభివృద్ధికి తదితర స్కీములు ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో బీసీ కులాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీఓ నర్సింహారెడ్డి, డీహెచ్‌వో కెఆర్.లత, డీఏవో వినోద్‌కుమార్, డీఈవో రాము, డీపీవో రంగాచారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కొర్నెలియస్, ఏడీ హ్యాండ్లూమ్స్ చౌడేశ్వరి, బీసీ సంఘం నాయకులు దోర్నాల వెంకటేశ్వర్లు, బీసీసంఘాల సమన్వయక కర్త కన్న పరశురాములు, ఎక్కలదేవి సింహాద్రి, మచ్చబాలనర్సయ్య, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేజీబీవీలో సామాజిక భావోద్వేగ నైపుణ్యాలపై శిక్షణ

*జనగామ రూరల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*



కేజీబీవీ జనగామ విద్యాలయంలో జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ టీచర్లకు సామాజిక భావోద్వేగ నైపుణ్యాలపై హైదరాబాద్‌కు చెందిన లర్నింగ్ కర్వ్ అనే స్వచ్ఛందసంస్థ వారు ఉపాధ్యాయులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈశిక్షణలో భాగంగా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు ఎలా పిల్లల భావోద్వేగాలను నియంత్రించుకునేలా చేయాలి, సహానుభూతి ప్రాధాన్యత, స్వీయ అవగాహనపై, బంధుత్వాలను పెంపొందించుకునే నైపుణ్యం, ఇలాంటి ఎన్నో నైపుణ్యాలను, మెళకువలను అందించారు. ఆరునుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రవర్తనలో కలిగే మార్పులను వివరించారు. క్రమశిక్షణతో ఉండే విద్యార్థులను అభినందిస్తూ స్టికర్స్, బ్యాడ్జెస్‌తో కూడిన మెటీరియల్‌ను ఉపాధ్యాయులకు కరదీపికలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు సీజీడీవో, జీఈసీవో మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు పిల్లలకు చాలా అవసరమని, ఇలాంటి కార్యక్రమాలలో నేర్చుకున్నది ఉపాధ్యాయులు తరగతి గదిలో పాటించాలని తెలిపారు. చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో అంతే ప్రాధాన్యత జీవన నైపుణ్యాలకు ఇవ్వాలని, ఈ నైపుణ్యాలే మనం సమాజంలో ఎలా మెలగాలి అనే మెలకువలను నేర్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో లర్నింగ్ కర్వ్ సంస్థ ప్రోగ్రాం అసోసియేట్ తులసి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- జిల్లా ప్రధాన కార్యదర్శిగా జైనరమేష్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*

ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా ఆర్యవైశ్యుల పెద్దల సమక్షంలో బుధవారం ఏర్పాటు చేశారు.



ఈసందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులుగా స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన పార్శికమల్ 2023-24సంవత్సరానికిగాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జైన రమేష్, కోశాధికారిగా ఐత బుచ్చిబాబులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటినుంచి కార్యవర్గం ఆర్యవైశ్య మహాసభ యొక్క కార్యక్రమాలను ప్రణాళికను రూపొందించి మంచి సేవా కార్యక్రమాలను, మండల కమిటీలను ఏర్పాటు చేయడంలో మా యొక్క పాత్రను పోషిస్తూ మీ అందరి సహాయ సహకారాలతో సంస్థను ముందు వరుసలో నిలబెట్టి మనవైశ్యులకు గొప్ప స్థానాన్ని కల్పించడంలో మేము కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఆర్యవైశ్యులు జొన్నల రాజేశ్వర్‌రావు, పజ్జూరి గోపయ్య, పోకల లింగయ్య, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, పజ్జూరి జయహరి, అరుగుల శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, గంగిశెట్టి ప్రమోద్, పజ్జూరి వేణుగోపాల్, గట్టు అమర్, ఐత బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండలస్థాయి క్రీడోత్సవాలు

*తరిగొప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని వెల్దిలోని తెలంగాణ రాష్ట్ర మోడల్‌స్కూల్‌లో ఈనెల 29, 30తేదీలలో మండలస్థాయి టోర్నమెంట్‌సెలక్షన్స్ నిర్వహించబడతాయని ఎస్జీఎఫ్ఐ మండల కన్వీనర్ ఎం.సుధారాణి తెలిపారు. ఈపోటీలలో మండలంలోని అన్ని పాఠశాల బాలబాలికలు అండర్ 17, అండర్ 14 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొనాలని తెలియచేశారు. కార్యక్రమంలో మండలంలోని పీఈటీలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోషణ మాసం

*తరిగొప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో అంగన్‌వాడీ సీడీపీవో రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్ పాలొనగని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడీ సెంటర్లలో అందుబాటులో ఉండే కోడిగుడ్లు, బాలామృతం, పాలు వంటివి వినియోగించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. అధిక పోషకాలు ఉండే ఆకుకూరలు, గోంగూర, మునగాకు, కరివేపాకు పాలకుర లాంటివి తీసుకోవాలని వీటితోపాటు చిరుధాన్యాలను వాడాలని తదితర ఆరోగ్య పోషకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంత, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం వసంతరాణి, అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ నిరంతర ప్రక్రియ

**- ప్రజలు ఆందోళన చెందవద్దు**

*జనగామటౌన్ / స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్ ఐదులక్షల ఆభా కార్డు చేయించుకోవడానికి, అదేవిధంగా రేషన్‌కార్డు ఈ-కెవైసీ చేయించుకోవడానికి ఈనెల 30వ తేదీ చివరి రోజు అనుకుని ఆధార్‌కార్డు రిజిస్ట్రేషన్ చేయించడం కోసం ఆధార్‌కార్డులోచిరునామా, ఫోన్‌నెంబర్, పేరు సరిచేయించుకోవడం కోసం జనగామ పట్టణంలోని వాటర్‌ట్యాంక్ పక్కనగల మీ-సేవా సెంటర్, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గల ఆధార్‌సెంటర్‌లో ప్రజలు ప్రతిరోజు తెల్లవారుజామున బారులు తీరుతున్నారు. ఆధార్ కార్డు రిజిస్ట్రేషన్ కొరకు డివిజన్‌కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఒక సెంటర్ ఎస్‌బీఐ బ్యాంక్‌లో మరోసెంటర్ కేవలం రెండు సెంటర్లు మాత్రమే ఉన్నాయి. అందులో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్ వద్ద పదిరోజులుగా మూసివేయడంతో ఎస్‌బీఐ బ్యాంకులో గల ఆధార్ సెంటర్ వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. వృద్ధులు, మహిళలు, చంటిపిల్లలతో వచ్చిన తల్లులు లైన్‌లో నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**-రిజిస్ట్రేషన్ నిరంతర ప్రక్రియ..:**

ఆయుష్మాన్ భారత్ కార్డు చేయించుకోవడానికి చివరి తేదీ ఏమీ లేదని ఇది నిరంతర ప్రక్రియ అని జనగామ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు బుధవారం తెలిపారు. ప్రజలు గడువు అయిపోతుందని ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలియచేశారు.

## రాఘవాపురంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



*పాలకుర్తి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*

మండలంలోని రాఘవాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం గాలికుంటు నివారణ టీకాలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వి.రఘుబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు వివరించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.శశాంక్‌రెడ్డి, డాక్టర్ కె.శ్రీనాత్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వరరావు, గోపాలమిత్రలు, బి.మధుమోహన్, సిహెచ్.సమ్మయ్య, ఆర్.సమ్మయ్య, ఎ.వెంకటరెడినడ, పశుమిత్రలు రజిత, రాజేశ్వరి, పశువైద్య సిబ్బంది బి.శివప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు వాసి గుండెపర్శ రాములుకు రాష్ట్రపతి అవార్డు

*పాలకుర్తి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*



జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ విభాగంలో మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గుండె పరుశ రాములుకు జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఈ బహుమతిని ఈనెల 29న రాష్ట్రపతి భవన్‌లోరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా అందుకున్నారు. కేంద్ర, యువజన క్రీడలమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ ఎన్ఎస్ఎస్ అమలు అవుతుంది చదువుకుంటు సామాజికసేవలో ఎన్ఎస్ఎస్ ద్వారా ఎన్నో సామాజిక సేవలో చురుకుగా పాల్గొన్నారు. ఈ ఎన్ఎస్ఎస్ ద్వారా జాతీయ స్థాయిలో తెలంగాణ నుంచి అందులో పాలకుర్తి ప్రాంతానికి చెందిన విద్యార్థికి అవార్డు రావడం గొప్ప విషయమని, సేవచేయాలనే గుణం విద్యార్థి దశలో యువత సామాజిక సేవవైపు దృష్టి సారించాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, చుక్కా రామయ్య ఫౌండేషన్ చైర్మన్ మాచర్ల పుల్లయ్య పరుశరాములును అభినందించారు.

# మేరి మిట్టి మేరా దేశ్

పాలకుర్తి / దేవరుప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : ఆజాద్‌కా అమృతోత్సవంలో భాగంగా తెలంగాణ పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుల ఇంటినుంచి మట్టిసేకరణ పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో మట్టిసేకరణ చేపట్టారు. బుధవారం మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధులు నివసించిన గృహాలను సందర్శించి ఆయా ఇండ్లనుంచి సరైన విధానంతో మట్టిని సేకరించి దేశమంతటా ఇలా సేకరించిన మట్టితో ఢిల్లీలో స్వాతంత్ర సమరయోధుల అమరవీరుల స్థూపం నిర్మించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని హన్మకొండ డివిజన్ పోస్టల్ సూరింటెండెంట్ వి.హనుమంత్ అన్నారు. స్వాతంత్ర పోరాటంలో అమరవీరుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఇంటిని మనుమరాళ్ల చిట్యాల రామచంద్రం, చిట్యాల సంపత్, చిట్యాల ఆశ్రిత, ప్రజలసమక్షంలో ఐలమ్మ నివసించిన గృహాన్ని సందర్శించిన పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులతో కలిసి ఐలమ్మ పుట్టిపెరిగిన ఇంటినుంచి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు, జనగామ సబ్ డివిజన్ ఎఎస్‌పీ మూల రమాదేవి, ఇన్‌స్పెక్టర్ పడమటింటి




అశోక్‌కుమార్, పాలకుర్తి పోస్ట్‌మాస్టర్ దయాకర్, మెయిలోవర్సి భాస్కర పోస్ట్‌మెన్ శిరీష, ఎడవెల్లి దండయ్య, భిక్షపతి, కిశోర్, సబ్ ఆఫీసర్ పరిధిలోని బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

-దేవరుప్పుల..:మేరి మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిగూడెంలో స్వాతంత్ర్య సమరయోధులు నివసించిన గృహాలను సందర్శించి ఆయా ఇండ్లనుంచి సరైన విధానంతో మట్టిని సేకరించి దేశమంతటా ఇలా సేకరించిన మట్టితో ఢిల్లీలో స్వాతంత్ర సమరయోధుల అమరవీరుల స్థూపం నిర్మించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, కామారెడ్డిగూడెం స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన షేక్‌బందగి గృహాన్ని, వారసులు అయిన సాబీర్ అలీ, వాజీద్ అలీ, అబ్దుల్ ఘనీమియా, వారి కుమారులు స్థానిక గ్రామ సర్పంచ్ సమక్షంలో షేక్ బందగీ నివసించిన గృహాన్ని సందర్శించిన పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులతో కలిసి పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంతు షేక్‌బందగీ పుట్టిపెరిగిన ఇంటినుంచి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో హన్మకొండ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంతు, జనగామ సబ్ డివిజన్ ఎఎస్‌పీ మూల రమాదేవి, ఇన్‌స్పెక్టర్ పడమటింటి అశోక్‌కుమార్, దేవరుప్పుల పోస్ట్‌మాస్టర్ రవికుమార్, మెయిలోవర్సి భాస్కర్, పోస్ట్‌మెన్ ఖలీల్‌పాషా, కామారెడ్డిగూడెం గ్రామసర్పంచ్ బిళ్ల అంజమ్మ, యాదవరెడ్డి, ఎంపీటీసీ జాకీర్‌హుస్సేన్, సీపీఐ రైతుసంఘం జిల్లా నాయకులు బిళ్ల తిరుపతిరెడ్డి, సీనియర్ మేటి మౌలానా, సబ్ ఆఫీస్ పరిధిలోని బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

# వానరల బెడదకు చెక్‌పెడుతున్న ఏల సోమసుందర్

దేవరుప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : మండలంలో కోతుల గుంపులు ఇండ్లు, వ్యవసాయ భూముల్లో విరుచుకపడుతున్నాయి. చెట్లు నరికేయడంతో కోతులకు ఆవాసం లేకుండా ఆహారం ప్రధాన సమస్యగా మారగా కోతుల స్వైరవిహారంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ దేవరుప్పుల మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ అన్నారు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు తిరుపతినుంచి మంకీ క్యాచర్స్ ప్రత్యేక టీమ్‌ను బుధవారం మండలకేంద్రానికి తీసుకవచ్చి కోతులను పట్టే కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రక్రియ నెలరోజుల వరకు జరుగుతుందని, దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, గొల్లపల్లి,



మన్‌పహాడ్, నాలుగు గ్రామాలలో కోతులను పట్టించడం జరుగుతుందన్నారు. మండలంలో నాలుగువేల కోతులను బంధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఒక్కో కోతిని బంధించడంకోసం 300రూపాయలు చెల్లించడం జరుగుతుందని, మొదటి రోజు దాదాపు నూటయాభైకి పైగా కోతులను బంధించినట్లు వాటిని ఏటూరునాగారం ఏరియా అటవీప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏల సోమసుందర్‌కు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, ఎండి.జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, నాయకులు భాషిపాక అబ్బయ్య, యాదగిరి, అనిల్, కుమార్, పరుశరాములు, స్మార్ట్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి మతిభ్రమించి మాట్లాడుతున్నాడు..!

**- కరుడుకట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు**

**- నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది**

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి మతిభ్రమించి రాష్ట్రంలో కాంగ్రెస్‌కు గ్యారంటీలేదని మాట్లాడుతున్నాడని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర విమర్శించారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని నమిలిగొండ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ జెండాను ఇందిర



ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరి సభలో అధినేత సోనియాగాంధీ తెలంగాణలో ఆరు గ్యారంటీలను రాష్ట్ర ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలు చేస్తామని తెలుపడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల తోటి కేసీఆర్‌కు మతిభ్రమించినట్లే ఇక్కడ కడియం శ్రీహరికి మతిభ్రమించినట్లయినయందని ఎద్దేవా చేశారు. అందుకే కాంగ్రెస్‌పార్టీ వాళ్లను తరిమికొట్టండని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. రానున్న రోజులలో కచ్చితంగా ప్రజలు కేసీఆర్‌ను కడియం శ్రీహరిని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని జోష్యం చెప్పారు. ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు మర్యాదగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిదని నోటికి వచ్చినట్లు మాట్లాడితే చెల్లుబాటయ్యే రోజులు పోయాయన్నారు. ప్రజలు స్పష్టమైన మెజార్టీతో ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించి టీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని ధృఢ సంకల్పంతోనే ఉన్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, జిల్లానాయకులు ఇనుగాల వెంకటేశ్వర్ ఒడ్డి, అశోక్‌రెడ్డి, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# కళ్లున్న కబోది కడియం శ్రీహరి..!

**-బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెరుమాండ్ల**

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :



బీజేపీకి దేశమంతటా గ్రామస్థాయిలో బూత్ కమిటీలు ఉండగా బీజేపీకి క్యాడర్ లేదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కళ్లున్న కబోదిలా మాట్లాడుతున్నారని బీజేపీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం డివిజన్‌కేంద్రంలో మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ నియోజకవర్గ ప్రజల దయతో ఉన్నత స్థాయికి ఎదిగిన కడియం శ్రీహరి అహంకారంగా మాట్లాడడం నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. దళితుడైన శ్రీహరి ప్రభుత్వంలో ఉండి వివిధ మంత్రి పదవులుచేసి ఉపముఖ్యమంత్రి పదవికూడా చేపట్టి నియోజకవర్గంలో ఎన్ని దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇప్పించాడో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో తాటికొండ రాజయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని తాము ఇద్దరం కలిసి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతామని ప్రజలకు ఇచ్చిన మాట ఎంతవరకు నిలబెట్టుకున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. తాను 2008, 2009లో ఇండిపెండెంట్‌గా అలాగే 2018లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం జరిగిందన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత వచ్చిందని, ఈసారి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించడం ఖాయమని అన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, శక్తికేంద్రం ఇన్‌చార్జి కందిమల్ల కృష్ణమూర్తి, బూత్ అధ్యక్షులు కుమ్మం సతీష్, పల్లెనాగరాజు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఉషాదయాకర్‌రావు పరామర్శ

పాలకుర్తి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : మండలంలోని మల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉరుమడ్ల రాజన్న తల్లి నర్సమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు నర్సమ్మ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పోశాల వెంకన్న, వసంత జుమ్మిలాల్, సంపతి శ్రీపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దిండిగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో రక్తహీనత గురించి అవగాహన

చిల్పూర్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో బాలబాలికలకు, తల్లులకు గర్భిణీలకు రక్తహీనతకు దూరంగా ఉండాలని చెప్పారు. రక్తహీనత రాకుండా ఉండడానికి తల్లిపాలు, గుడ్డు, ఆకు కూరలు, పోషకాహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. బాలింతలు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, ముర్రుపాలు తాగించకపోతే పిల్లలు బలంగా ఉండకపోవడం, నీరసంగా ఉండడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, సౌభాగ్య, విజయ, రజిత, ఆశవర్కర్లు సుమ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణిలో రెండేళ్ల కాలపరిమితితో ఎన్నికలు నిర్వహించాలి




కోల్‌బెల్ట్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త)
సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు రెండేళ్ల కాలపరిమితితో నిర్వహించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి ఎన్నికల విషయంలో తలపెట్టిన సమావేశంకు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నుండి కామెర గట్టయ్య, నీరటి రాజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లిన్ అనే నల్లచట్టాలను మార్చాలని, సింగరేణి పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల విషయంలో చర్చించి అగ్రిమెంట్ మాత్రం గెలిచిన సంఘాలతో చేసుకోవాలని సూచించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమితిని రెండేళ్లకు కొనసాగించాలని, ఎటువంటి షరతులు లేకుండా డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ తరపున దేవి సత్యం, దాసరి జనార్దన్, జైపాల్‌సింగ్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

భూపాలపల్లి, సెప్టెంబర్27, (ప్రభాతవార్త):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసాయి. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన వినాయక మండపాల ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమంను చేపట్టారు. నిమజ్జన కార్యక్రమంను ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్, డీఎస్పీ ఏ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి కోరటం జరిగింది. అదే విధంగా భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలోని ప్రధాన రోడ్లలో ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. గణేష్ చౌక్ వద్ద హిందూ ధర్మ వాహిని, అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్మవాహిని ఆధ్వర్య ంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వినాయక మండళ్లను సన్మానం చేయటం జరిగింది. కాళేశ్వరంకు నిమజ్జనం కోసం వెళ్లే వినాయక మండల్ల అధ్యక్ష, కార్యదర్శులను ఆయా కమిటిల ఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది.

## ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్27, (ప్రభాతవార్త)
ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహారదీక్షలకు మద్దతు ప్రకటించిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించటంలో జాప్యం చేస్తుందని విమర్శించారు. ఆశా వర్కర్‌లకు కనీస వేతనం 18 వేలకు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, కరోనా సమయంలో రిస్క్ అలవెన్స్ 16 నెలల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో ఆశా వర్కర్‌లు 106 రోజుల పాటు సమ్మె చేసి ప్రభుత్వ మెడలు వంచి జీతాలు పెంచుకోవటం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్‌ల వేతనాలను పెంచాలని రాజయ్య డిమాండ్ చేశారు.

## మోరంచపల్లి బాధితులను పట్టించుకోని పాలక ప్రభుత్వం

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త)



మోరంచపల్లి గ్రామం వరద తాకిడి గురై రెండు మాసాలు గడుస్తున్నా ఆదుకోవటంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బిజేపీ వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి ఆరోపించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రెండు మాసాల క్రితం వరద బీబత్సం వలన గ్రామంలోని ప్రజలు సర్వం కోల్పోయారని, ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఇంటికి 10 వేలు మాత్రమే చెల్లించి నేటి వరకు ఎటువంటి పునరావాస చర్యలు చేపట్టలేదని అన్నారు. మోరంచపల్లి బాధితులను ఆదుకోవటం కోసం సింగరేణి, ఇతర ఉద్యోగ సంఘాలు నిధులను సమీకరించి కలెక్టర్‌కు అట్టి సొమ్మును జమ చేసినా నేటి వరకు ఎందుకు అట్టి మొత్తంను బాధితులకు చెల్లించటం లేదని ప్రశ్నించారు. దాతలు ఇచ్చిన నిధులను గ్రామస్తులకు చెల్లించకుండా తాత్సర్యం చేయటం సరికాదని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి దాతలు ఇచ్చిన విరాళాలను బాధిత కుటుంబాలకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్27, (ప్రభాతవార్త)
సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచీ కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి పలు విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, కుటుంబ సభ్యులందరికి ఉచిత వైద్యం అందించి బోనస్ పెంచాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 2022లో 18 రోజుల పాటు సమ్మె చేయటం జరిగిందని, ఆ సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం కొన్ని డిమాండ్లను పరిష్కరించగా మరి కొన్ని డిమాండ్‌లు మిగిలి ఉన్నాయన్నారు. జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు పెంచాలని, బోనస్ 10 శాతంకు తగ్గకుండా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగసారపు శ్రీనివాస్, మాడగాని విజేందర్, జి శ్రీనివాస్, పి శ్రీనివాస్, ఎల్ శంకర్, నారాయణ, దోర్నాల తిరుపతి, గోవిందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్‌లో చేరిన యువ కార్మికులు

### కేటికే 6 ఫిట్ సెక్రటరీగా కార్తీక్

కోల్‌బెల్ట్, సెప్టెంబర్27, (ప్రభాతవార్త)



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గనికి చెందిన యువ కార్మికులు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ సమక్షంలో బీఎంఎస్‌లో చేరారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాల్యాల కార్తీక్, పునీత్‌రావు, చిట్యాల ప్రవీణ్, రొద్ద అనిల్, కుంట్ల సాగర్, చిలుక సుభాష్, జానీ, అనిల్, శివ, రెడ్డిరాజు, డేవిడ్, శ్రావణ్, రమేష్, అరుణ్ తదితరులు బిఎంఎస్‌లో చేరగా అప్పాని శ్రీనివాస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కేటికే 6వ గని ఫిట్ సెక్రటరీగా మల్యాల కార్తీక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పొండ్రాల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, రంగనాయకుల జనార్దన్, రఘుపతిరెడ్డి, ఓదెలు, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ గర్జనను విజయవంతం చేయండి

నర్సంపేట, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)
నర్సంపేట మండలం ముగ్దుంపురం గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు మర్ద సతీష్ గౌడ్ మరియు గ్రామ ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య అధ్యక్షతన గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న జరగబోయే గౌడ గర్జన వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా గౌడ జేఏసీ నాయకులు రామగోని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ హన్మకొండలో జరగబోయే గౌడ గర్జన సభకు గౌడులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దూపటి మనోహర్ గౌడ్, గ్రామ సభ్యులు మండ కార్తీక్ గౌడ్, ఎలకట్టి సాయిబాబా, బైరగోని ప్రసాద్, బైరగోని సత్యం, జూలూరి వెంకటేశ్వర్లు, పూజారి సునీల్, చీకటి మల్లయ్య, జూలూరి వెంకటేశ్వర్లు, చీకటి ప్రభాకర్, బైరగోని అరుణ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### -కొండా సంధ్యారాణి

పరకాల,(ప్రభాతవార్త)
అలుపెరుగని పోరాట యోధుడు కొండా లక్ష్మణ బాపూజీ అని కొండా లక్ష్మణ బాపూజీ మనుమరాలు కొండా సంధ్యారాణి అన్నారు. నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ బాపూజీ 108వ జయంతి సందర్భంగా పరకాల బస్ డిపో వద్ద ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ బాపూజీ విగ్రహం దగ్గర పోపా అధ్యక్షుడు, విగ్రహ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండా సంధ్యరాణి, బిఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా విడిచిపెట్టిన త్యాగశీలి అని కొనియాడారు. 2000 సంవత్సరంలో మలిదశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాకుండా సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను బిఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారన్నారు. ప్రత్యే రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తెల్చి చెప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, దళితబంధు జిల్లా కో-ఆర్డినేటర్ సోదా రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, డాక్టర్ మంత్రి కాశయ్య, చిదురాల దేవేందర్, మెండు రవీందర్, పల్నాటి సతీష్, శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, పద్మశాలి నాయకులు ఉన్నారు.

## ఉద్యమాలకు స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :
ఎన్నో ఉద్యమాలకు స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. కేయూ బీసీ సెల్ సంచాలకుడు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ పరిపాలన భవన్ ప్రాంగణంలో నిర్వహించిన 108వ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీసీ హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రసంగించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాసరావుతోపాటు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**- నిఖార్సైన ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ..:**

నియంతృత్వ భూస్వామ్య నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ఉద్యమంలో ప్రారంభమైన కొండా లక్ష్మణ్ బాపూజీ రాజకీయ జీవితం మూడుతరాలకు ఆదర్శప్రాయమని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. బుధవారం కేయూ జర్నలిజం విభాగంలో జరిగిన హక్కుల నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆచార్య వల్లూరి రాంచంద్రం, రాష్ట్ర కార్యదర్శి డా. చందా మల్లయ్య, జిల్లానాయకులు డా. మోత్కూరి అంజయ్య, శ్రీకాంత్, కొట్టెభాస్కర్, డా. వంగాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలి




*గార్ల, సెప్టెంబర్25 (ప్రభాతవార్త):*
ప్రాణత్యాగాలకు సిద్ధపడి పోరాడి, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వెంటనే ఉద్యమకారులకు సంక్షేమనిధిని ఏర్పాటు చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుండా వెంకటరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ గార్ల బయ్యారం మండలాల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, విద్యావంతుల వేదిక రాష్ట్రఉపాధ్యక్షులు, న్యాయవాది జంపాల విశ్వ,లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమకారులు స్థానిక అమరవీరుల స్థూపం సమీపంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరుకుంది. వారు రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపి మాట్లాడుతు ఉద్యమకారుల సమస్యల పరిష్కారంలో అన్నిపార్టీలు అండగా ఉంటాయని, ఇప్పటికైనా ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించి ఉద్యమకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాదాన్యత ఇవ్వాలని, పిల్లలకు ఉచితవిద్య, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని, నెలకు 25వేలు పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికి బంగారు తెలంగాణగా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉద్యమకారుల సంక్షేమం కోసం పాటుపడాలని లేనియెడల ఉద్యమారులంతా ఏకమై ప్రభుత్వాన్ని దింపడం కోసం మరో ఉద్యమానికి సిద్ధంకావల్సి ఉంటుందని హెచ్చరించారు. కొమ్మరాజు జగదీష్ అధ్యక్షతన ఈకార్యక్రమంలో టిటిఎఫ్ ఉపాధ్యాసంఘం నాయకులు వీరునాయక్, సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు. ఉద్యమకారులు భూక్య నాగేశ్వరావు, శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, పిల్లలమర్రి వీరస్వామి, తోడేటి శ్రీనివాస్, జానిమియా, ఇర్రిరవి, యాకూబ్‌పాష, నిడికొండ సాంబశివరావు, యాకూబ్‌పాషా, మోత్కూరి విద్యాసాగర్, ఏసుమల్ల రాజశేఖర్, భద్రన్న, మల్లేష్, గణేష్, భూక్యశ్రీను, సునిత, పిడిఎస్‌యు మునగాల మహేష్, తదితరులున్నారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



*గార్ల, సెప్టెంబర్27 (ప్రభాతవార్త):*
21వ సంవత్సర గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్‌యువ సేనా ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, అనారోగ్యంతో బాధపడుతున్న, సరియైనగూడు లేని నిరుపేదలకు ఆర్థిక సహంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. స్థానిక వర్తక సంఘభవన్‌లోని గణపయ్య మండపం వద్ద ఏర్పాటు చేసిన నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్సై బాణోత్ వెంకన్న, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్,లు ముఖ్య అతిధులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. 21వ సంవత్సరంలోకి అడుగిడిన గణేష్ నవరాత్రుల సందర్భంగా బుధవారం తొలుత గణేష్ యువసేనా ఆధ్వర్యంలో స్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు యువసేనా ఒకవైపు గణపయ్యకు భక్తిశ్రద్దలతో నిష్టగా పూజలు నిర్వహిస్తు, మరో వైపు మానవసేవయే మాధవసేవ అంటు నిరుపేదలకు ఆర్థిక చేయూత అందించడం అభినందనయమని కమిటి సభ్యులను అభినందించారు. యువత ఉన్నత విద్యతో పాటు సమాజ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం గర్వించదగినదని, యువత సక్రమైన మార్గంలో నడుస్తు ఆదర్శంగా నిలవాలని యువసేనా ఆధ్వర్యంలో భవిష్యత్‌లో భక్తిమార్గంతో పాటు మరెన్నో సమాజ సేవాకార్యక్రమాలు చేయాలని సూచించారు. అనంతరం కమిటి సభ్యులు మాట్లాడుతు నిరుపేదలకు దుప్పట్లుతో పాటు అంబేద్కర్ నగర్‌లో పక్షవాతంతో బాధపడుతున్న యుగందర్, పుట్టకోట బజార్‌లో కీళ్ళవాతం భారినపడి సరియైనా గూడు లేని దానమ్మ,లకు 5వేల రూపాయల విలువ చేసే బియ్యం, నిత్యవసర, కూరగాయలు అందించినట్లు తెలిపారు. ఉద్యోగ, వ్యాపారరిత్య స్థిరపడిన, యువత ప్రతి ఒక్కరు సమాజసేవలో భాగస్వాములు అయ్యేందుకు ముందుకు రావాలని కోరారు. భవిష్యత్ యువసేనా ఆధ్వర్యంలో భక్తితోపాటు మరిన్నీ సేవాకార్యక్రమాలు చేపట్టి ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు కట్టారమేస్, కాలా విశాల్‌జైన్, వతంగి ప్రవీణ్‌కుమార్, సూత్రపు రాజు, కొదుమూరి రాకేష్, తాళ్ళూరి మహేష్, రాహుల్, రోహిత్, శ్రీకాంత్, సాయి, తదితరులున్నారు.

# శోభాయమానంగా గణేష్ నిమజ్జనోత్సవం

**పూజలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు**

**గణనాథుడికి భక్తుల ఘన వీడ్కోలు**

*పరకాల,(ప్రభాతవార్త*
నవరాత్రుల పూజలందుకున్న ఆదిదేవుడు గణాధిపతి వినాయకుడి నిమజ్జనోత్సవం పరకాల పట్టణంలో బుధవారం భారీ శోభాయాత్రలతో వైభవంగా సాగింది. భారీ శోభాయాత్రలు ఊరేగింపులు కోలాటలు,నృత్య ప్రదర్శనలు భజనలు వివిధ వేషధారణలతో భారీ శోభాయాత్రలతో పార్వతిశంకరులు ముద్దుల తనయుడైన వినాయకుడినితల్లి గంగమ్మ ఒడికి చేరి ఘనంగా నిమజ్జనోత్సవం చేశారు. ఉదయం నుండే వినాయక విగ్రహాల తరలింపు ప్రారంభం కాగా రాత్రి వరకు కూడా విరామం లేకుండా నిమజ్జనాలుకొనసాగాయి. భక్తిపారవశ్యంతో వినాయక శోభాయాత్రలు నిమజ్జనోత్సవాలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. కాగా నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టింది. మొత్తానికి గణేష్ నిమజ్జన వేడుకలు వీదివీదిన మిన్నంటగాఎలాంటి అవశృతులు లేకుండా నవరాత్రోత్స వాలు ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అలాగేమండలంలోని గ్రామాల్లో నిమజ్జనాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. డప్పులు, యువకుల కేరింతల నడుమ గణనాథులు విగ్రహలను ఊరేగించారు. గ్రామాల్లో చెరువులుకుంటల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై

## వడగండ్ల వానతో భారీ నష్టం

*నడికూడ,(ప్రభాతవార్త):*
రెండు సంవత్సరాల క్రితం 6 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో మిర్చి పంట వేయగా పంట చేతికచ్చిన సమయంలో ప్రకృతి పగపట్టినట్టు అకాలంగా వడగండ్ల వాన పడి పెట్టిన పెట్టుబడి 10 లక్షల దాక నష్టపోగా పండిన పంటను కూడా నష్టపోయారు. అప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులతో పర్యటించారు. వీరి పంటను కూడా పరిశీలించి కౌలు రైతు అనిల్‌ను కూడా పరామర్శించారు. కౌలురైతులకు కూడా ప్రభుత్వం ద్వారా సహాయం అందుతుందని భరోసా కల్పించారు. చివరగా వీరికి ప్రభుత్వం ద్వారా అందిన పంట నష్టపరిహార సాయం 7 వేల రూపాయలు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఆధారం కోల్పోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల కేంద్రానికి చెందిన నాగుర్ల యువసేనా నాయకుడు లోకేటి నగేష్ కోరారు. .అనారోగ్య కారణాల వలన చాలా ఖర్చు అయిన తనకు పంట పెట్టుబడికి తీసుకువచ్చిన అప్పుల బాధకూడా తోడయిందన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య



*గార్ల, సెప్టెంబర్27 (ప్రభాతవార్త):*
ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టులు చేయడం ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని బుధవారం శాంతియుతంగా ఆందోళనలకు సిద్ధం అవుతున్న వారిని ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు స్థానిక నెహ్రూ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అంగన్‌వాడీలకు పనికితగిన వేతనం 26వేలు ఇస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్యకర్తలకు 10లక్షలు, ఆయాలకు 5లక్షలు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, కుటుంబాలు దూరంగా ఉంటు గత మూడువారాలుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సబబుకాదన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా, మండల నాయకులు నీలాదేవి, తాళ్ళూరి పద్మ, సుజాత, కృష్ణకుమారి, శ్రీలక్ష్మి, విక్టోరియా, వసంత, లక్ష్మీ, తదితరులున్నారు.

## సొసైటీలో లెక్కలు చూపకపోవడం బాధాకరం !

పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించిన సొసైటీ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి...

*నడికూడ,(ప్రభాతవార్త):*
మాదారం వ్యవసాయ సహకార సంఘం లి. వైస్ చైర్మన్ చెలుమల్ల సురేందర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటిస్తూ తన రాజీనామా పత్రాన్ని చైర్మన్ టేబుల్‌పై పెట్టారు. సహకారం సంఘంలో జరిగే లావాదేవీల గూర్చి వివరాలు సొసైటీ వైస్ చైర్మన్‌కు తెలుపక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, డైరెక్టర్ తిరుపతి సంఘంలో అవినీతి జరుగుతున్నట్లుగా చైర్మన్, సీఈఓలపై చేసిన పలు ఆరోపణల మేరకు పలు పత్రికల్లో ప్రచురితం కాగా బుదవారం మాదారం సొసైటీ కార్యాలయంలో సొసైటీ పాలకవర్గంతో డీసీఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్ విచారణ చేయడం జరిగింది. వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి మీడియా ముందు మాట్లాడుతూ విచారణలో 7 కోట్లకు సంబంధించి ఇన్వాయిస్ లేదని రాసుకున్నట్లుగా తెలిపారు. ట్రాన్స్ పోర్టుకు సంబంధించిన వివరాలు కూడా సీఈఓ తెలుపడం లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సంఘంలో లావాదేవీల లెక్కలు చూపడం లేదని ఆవేదన గురై తన రాజీనామా చేస్తున్నట్లుగా తెలిపారు.. తన రాజీనామ పత్రాన్ని జిల్లా అధికారులు ఆమోదించాలనితెలిపారు. విచారణ చేసిన డీసీఓ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను వివరణ కోరగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

## కౌలు రైతు మృతితో పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబం

*నడికూడ,(ప్రభాతవార్త):*
నడికూడ మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు తోర్నె అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది. తనకు ముగ్గురు ఆడకూతుర్లు, తన తండ్రి కూడా అనారోగ్యంలో బాదపడుతున్నాడు. భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుని జీవనం సాగించే తన కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయిందని తన తల్లి, భార్యా పిల్లలు మనోవేదన చెందుతున్నారు. అతను లివర్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రుల పాలయ్యాడు, వ్యవసాయంలో కూడా చాలా నష్టపోయాడు దీంతో అప్పులు ఎక్కువ కావడంతో తనకు అప్పుల భాధకూడా తోడయింది .కాలుకు అయిన గాయంతో ఇన్ఫెక్షన్ కావడం, తనకు ఇతర ఆనారోగ్య కారణాలతో బాదపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఇపుడు తన కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అనిల్ ఉన్నట్లయితే అప్పులు తీర్చేవారమని గుంటా భూమి లేని ఆ కుటుంబానికి ఆసరా లేకుండా అయిందని వారి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతుంది.

# డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీల రాస్తారోఖో

నెల్లికుదురు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసీ, సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చిర్ర లక్ష్మినర్సమ్మ, పద్మ, వీరలక్ష్మి, సరస్వతిలు మాట్లాడుతూ.... అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని గత 17రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 1గంటపాటు రాస్తారోఖో నిర్వహించగా, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని రాస్తారోఖోను విరమింప చేశారు. ఈ



కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సైదులు, బైస స్వామి, పద్మ, మంజుల, అరుణ, ఎల్లమ్మ, విజయతోపాటు పలువురు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## పసుపు పంటలో క్షేత్ర పరిశీలన

నెల్లికుదురు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



వాణిజ్య పంటలైన పసుపు, మిర్చి పంటలతోపాటు వరిలో వచ్చే చీడపీడ తెగుళ్ళపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి చత్రునాయక్ రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన రైతుల వ్యవసాయ క్షేత్రాల్లోని పసుపు పంటలను స్థానిక మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందచేశారు. అదే రైతులు వాణిజ్య పంటలతోపాటు ఆర్థిక లాభదాయకంగా ఉన్న పామాయిల్ పంటలవైపు రైతు దృష్టి కేంద్రీకరించాలని, పామాయిల్ పంటకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వంటి విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వల్లంల ప్రవీణ్, రైతులు బిట్ల బుగ్గయ్య, పులి శ్రీనివాస్, మద్ది వీరయ్య, దాసరి రవితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నిధులతో రూ.5లక్షలతో సిసి రోడ్డు

నెల్లికుదురు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని మధనతుర్తి గ్రామంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ గ్రామాభివృద్ధికి అందచేసిన నిధులు రూ.5లక్షలతో సిసిరోడ్డు పనులను చేపట్టి నేటితో పూర్తి చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు కొప్పు శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో మా గురువు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మధనతుర్తి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సహకరించడం సంతోషదాయకం అన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమపథకాలతో రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మాగ్రామం అధిక మెజారిటీని ఇవ్వడానికి గ్రామప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రోడ్డును మంజూరి ఇస్తూ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపగాని యాకయ్య, మంద శ్రీను, సాయిలు, గుండెపాక యాకయ్య, కొప్పు కరుణాకర్, బిర్రు మహేష్, అమంచి రమేష్, వర్ధాపురం మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



## కేయూ ఇన్‌స్టెంట్ పరీక్షా ప్రశాంతం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

కేయూ డిగ్రీ ఇన్‌స్టెంట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎన్.తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరుసంవత్సరాల విరామం తరువాత ఈ సంవత్సరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో వరంగల్ నగరంలో రెండు పరీక్షా కేంద్రాలు, ఖమ్మంలో 1, పాల్వంచ1, నిర్మల్‌లో 1, ఆదిలాబాద్‌లో 1 పరీక్షాకేంద్రం ఉన్నట్లువీటిలో మొత్తం 1400మంది విద్యార్థులు ఈ పరీక్ష రాసినట్లు తెలిపారు. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షలనియంత్రణ అధికారిని డాక్టర్ ఎన్.తిరుమలదేవి నగరంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

## 'తపాలా'సేవలను వినియోగించుకోవాలి

### పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అనంత్‌రామ్ నాయక్

పరకాల, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ పోస్టల్ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పరకాల సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ అనంతరామ్ నాయక్‌అన్నారు. బుధవారం పరకాల సబ్‌డివిజన్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా అనంత రామ్ నాయక్ మాట్లాడుతూ 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన తపాలాశాఖ మారుతున్న కాలానికి అనుగుణంగా తమ సేవలను విస్తరిస్తోందని బట్వాడ నుండి మొదలు కొని డిజిటలైజేషన్ వైపు అడుగులు వేస్తోందని ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తపాలశాఖ ద్వారా ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం, రికరింగ్ డిపాజిట్ ఇన్సూరెన్స్ ఐపిపిబి బ్యాంకు సేవలుఆధార్ సర్వీసెన్ డిజిటల్ చెల్లింపులు యాక్సిడెంట్ గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాలు అన్ని పోస్టపీసులో అందుబాటులో ఉన్నాయని ఈ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ కూరాకుల మొగిలి, పోస్టల్ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరం

దుగ్గొండి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నడని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముద్దునూర్ రేబల్లే గ్రామంలో బుధవారం గృహలక్ష్మి పథకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తున్నాడన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేపూరి సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ కొంగర అరుణ రవి, కార్యదర్శి అనిల్ కారోబార్ కుమారస్వామి, మేర్గు రాంబాబు, అంకెశి కమాలకర్, చందుగౌడ్, దేవేందర్, శ్రీనివాస్, మధుకర్, భాస్కర్, రాజమౌళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నిమజ్జనానికి తరలిన గణనాధులు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువుతీరిన గణనాధులకు బుధవారం నిమజ్జనం చేశారు. కాగ మండల కేంద్రంలోని మాల యువత గణేష్ వద్ద గణేష్ లడ్డుకు వేలం పాటలో రూ.30వేల 116లకు పప్పుల కుమారస్వామి, లక్ష్మినర్సింహాస్వామి దేవస్థానం వద్ద వినాయకుని లడ్డుకు వేలంలో రూ.21వేల 116లకు వద్దిరాజు దేవేందర్, మండలంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద గణేష్ లడ్డుకు వేలంలో రూ.5వేల 216లకు మాలే రమేష్‌లు చేజిక్కించుకున్నారు. కాగ గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని కోలాటలు, నృత్యాలతో ఆయా ఉత్సవ కమిటీలు అంగరంగ వైభోవంగా గణేష్‌ను ఊరేగిస్తు నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రాయాల ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

తరిగొప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదిరోజులు విశేష పూజలు అందుకున్న గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చు నిమజ్జన శోభాయాత్ర మండలకేంద్రంలోని భక్తాంజనేయ ఆలయ కమిటీ, త్రిశూల్‌యూత్, గణేష్‌యూత్, మార్కండేయ దేవాలయ భక్త కమిటీ, శంభులింగేశ్వర దేవాలయ భక్త కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కమిటీల యాజమాన్యం, భక్త బృందం మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా బాలాజీ నాయక్

నెల్లికుదురు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్, మండలంలోని రత్తిరాం తండాకు చెందిన గుగులోతు బాలాజీ నాయక్‌కు కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం చేసినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన బాలాజీ నాయక్ మాట్లాడుతూ... తాను పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇవ్వడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నామని, పార్టీ పెద్దలు నాకు ఈ అవకాశం ఇవ్వడంతో నాపై మరింత బారం పెరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలను కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషిచేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డితోపాటు మండలంలోని ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్‌ను విగ్రహాలను నిలబెట్టుకున్న గణేష్ నిర్వాహణ కమిటీలు నేడు నిర్వహించుకునే గణేష్ నిమజ్జనాన్ని ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవడానికి నిర్వాహకులు సహకరించాలని స్థానిక ఎస్సై క్రాంతికుమార్ సూచించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.... గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని వెలుతురు సమయంలో నిర్వహించుకోవడం ద్వార ప్రమాధాలను నివారించవచ్చునన్నారు. చిన్నపిల్లలు నిమజ్జన కార్యక్రమ వద్ద దూరంగా ఉండాలని, నిమజ్జనానికి ఎక్కువ లోతు నీటిలోకి వెళ్ళకుండా చూసుకోవాలని, ఈతరాని వ్యక్తులు నీటికి దూరంగా ఉండాలని సూచించారు.

# గూడూరులో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



## పోటాపోటీగా లడ్డూ ప్రసాద వేలాలు

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

'గణపతి బప్పా మోరియా' నినాదాలు గూడూరు మండలంలో బుధవారం మారుమ్రోగాయి. మండలంలోని ఊరువాడా మొత్తం గణపతి నిమజ్జనోత్సవ సందడి నెలకొంది. ఈనెల 18న వినాయకచవితి పర్వదినం సందర్భంగా గ్రామగ్రామాన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం నిమజ్జనోత్సవ వేడుకల సంబురాలు అంబరాన్నంటాయి. గణపయ్యల చేతిల్లో ప్రసాదంగా ఉంచి ఇన్నిరోజులు పూజలు చేసిన లడ్డూలను నిర్వాహకులు బహిరంగ వేలం వేయగా లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. గూడూరుతో పాటు మండలంలో మొత్తం ఈసారి 189 చోట్ల గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించినట్లు అధికారిక సమాచారం ప్రకారం తెలిసింది. మండలకేంద్రంలో గూడూరు, గొల్లగూడెం, చంద్రుగూడెం ప్రాంతాల్లో 20కి పైగా విగ్రహాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించారు. లడ్డూప్రసాదం వేలం పాటలో శివాలయంలోని గణపతి లడ్డూ రూ.36 వేలకు భక్తులు దక్కించుకోగా మండలంలోని వెంగంపేట గ్రామంలోని గణపతి లడ్డూ ప్రసాదం రూ.35 వేలకు బానోతు సరితరాజేందర్‌లు దక్కించుకున్నట్లు తెలిసింది. దాదాపు అన్ని చోట్ల నిర్వహించిన లడ్డూ ప్రసాద వేలంలో భక్తులు పోటాపోటీగా పాల్గొని ప్రసాదాన్ని దిక్కించుకున్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులు గణపయ్యలను ప్రధాన వీధుల్లో ఘనంగా ఊరేగించి సమీప చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేసారు. ఆయా గ్రామపంచాయతిల ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవ ఏర్పాట్లు చేసారు. కాగా గూడూరు మండల కేంద్రంలో గణపతి విగ్రహాలను పట్టణ సమీపంలోని పాకాల వాగులో నిమజ్జనం చేసారు. అర్ధరాత్రి వరకు ఈ వేడుక కొనసాగింది. అయితే పలుచోట్ల ఇంకా కొన్ని విగ్రహాలను అలాగే ఉంచిన నిర్వాహకులు గురు, శుక్రవారాల్లో నిమజ్జనవేడుక నిర్వహించనునట్లు తెలిసింది. నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలా౦టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.




# సంఘ అభివృద్ధికి సహకరించాలి



గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పిఏసిఎస్‌ను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సభ్యులుగా ఉన్న రైతులు సహకరించాలని గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి కోరారు. పిఏసిఎస్ మహజన సభ బుధవారం ఆ సంఘ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటి వరకు సంఘ లావాదేవీలను, ఆర్థిక పురోభివృద్ధికి నిర్వహించిన వ్యాపారాల గురించి వివరించారు. సంఘంలో మొత్తం 6918 మంది రైతులు సభ్యులుగా ఉండగా రూ.1.45 కోట్లు వారి వాటాధనంగా ఉందన్నారు. మొత్తం సభ్యుల్లో 1334 మంది రైతులు సంఘం నుండి వివిధ రకాల రుణాలు పొంది ఉన్నారని వారి నుండి సంఘానికి రూ.7.25 కోట్లు చెల్లింపుల క్రింద రావాల్సి ఉందన్నారు. సంఘ ఆర్థికపరమైన వనరుల సమకూర్చుకునే లక్ష్యంతో ఈ ఆరు మాసాల కాలంలో 19వేల ఎరువుల బస్తాలు విక్రయించి రూ.60.67 లక్షల వ్యాపారం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రబీ సీజన్‌లో సంఘ పరిధిలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 6.90 కోట్ల విలువైన ధాన్యం ఖరీదు చేయడం జరిగిందని, దీని వల్ల 629 మంది రైతులకు లబ్ది చేకూరిందన్నారు. భవిశ్యత్తులో సంఘం ద్వారా రైతులకు మరిన్ని ప్రయోజనాలు సమకూరే విధంగా సమర్థవంతంగా లావాదేవీలు నిర్వహించడానికి పాలకవర్గ సభ్యులతో పాటు రైతులు, బ్యాంకు అధికారులు సహకరించాలని చైర్మన్ లింగారెడ్డి కోరారు. ఈ మహాజనసభలో వైస్‌చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు, పిఏసిఎస్ సిఇఓ సిహెచ్ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట



మరిపెడ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, కృత్రిమ అవయవాల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కొరకు తమ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగుల గురించి పట్టించుకున్నవారు లేరని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ దివ్యాంగులకు ఇచ్చే ఆసరా పెన్షన్‌ను 3016లకు పెంచి తాజాగా ఆ మొత్తాన్ని 4016కు పెంచి క్రమం తప్పకుండా అందజేస్తున్న ఘనత దక్కించుకున్నారన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లక్ష్మణ్‌బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. స్వరాష్ట్రం కొరకు పరితపించిన తొలితరం ఉద్యమకారుడిగా లక్ష్మణ్‌బాపూజీ నిలిచారని, రాజకీయాలకే ఆయన ఎంతో వన్నె తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ రాజు, మహేందర్‌రెడ్డి, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



గంగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తమ సమస్యల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీల కోర్కెలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారికి కనీస వేతనాలు చెల్లించాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలం డిమాండ్ చేసారు. గంగారం మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గంగారం సెంటర్‌లో మానవహారం నిర్వహించగా శ్రీశైలం మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారం కొరకు 17 రోజులుగా అంగన్వాడీలు నిరవధికంగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అంగన్వాడీలను నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ పాలకులకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లన్నింటినీ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డి, పిఓడబ్ల్యు, పిడిఎస్‌యు నాయకులు బూర్క వెంకటయ్య, ఈసం జగ్గారావు, వజ్జ సమ్మక్క, మాజీ ఎంపిటీసీ పద్మ, సరస్వతి, సారలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్య నిమజ్జనం



గంగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

గంగారం మండల కేంద్రంలో గణపతి నిమజ్జనోత్సవ వేడుక సందర్భంగా ప్రధాన వీధుల్లో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో కూడా నిమజ్జనోత్సవ సందడి చోటు చేసుకుంది. తొమ్మిదిరోజుల పాటు కొలువు దీరిన గణనాథులకు నిత్య పూజలు నిర్వహించిన నిర్వాహకులు స్వామిని బుధవారం గంగమ్మతల్లి ఒడికి చేర్చారు. గణేష్ మండపాల వద్ద నిర్వహించిన లడ్డూల వేలంలో పాల్గొన్న భక్తులు లడ్డూ ప్రసాదాలను దక్కించుకునేందుకు పోటీ పడ్డారు. నిమజ్జనోత్సవం సందర్భంగా వినాయక విగ్రహాలు సర్వాంగ సుందరంగా అలంకరించి వాడవాడన ఊరేగించి ఆయా గ్రామాల పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువల వద్దకు తరలించి నిమజ్జనం చేసారు.

# గూడూరులో బిఎస్‌పి జెండా పండుగ

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

బిఎస్‌పి జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులో బిఎస్‌పి జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివరాజ్, జిల్లా ఇంచార్జి దార ప్రసాదరావులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అగ్రవర్ణ పాలక పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్‌లు పేద వర్గాల ఓట్లు దండుకొని కోట్లకు అధిపతులవుతున్నారన్నారు. తెలంగాణాలో బిసిలకు దాదాపు 70 శాతం అసెంబ్లీ సీట్లు కేటాయించిన ఏకైక పార్టీగా బిఎస్‌పి నిలిచిందన్నారు. భవిశ్యత్ తరాల మార్పుకోసం విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో ఎవరికి ఎంత వాటా దక్కాలో బిఎస్‌పి ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు విజయకాంత్, ఉపేందర్, శ్రీనివాస్, నాగరాజ్, మహేందర్, హేమంత్ పాల్గొన్నారు.



# పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్‌బాపూజి జయంతి



కేసముద్రం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పద్మశాలి సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రవీందర్‌రావు, పద్మశాలి సంఘం మండల, పట్టణ అధ్యక్షులు నరసయ్య, వీరన్నలు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి లక్ష్మణ్‌బాపూజీ ప్రతీకగా నిలిచారన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్రతో పాటు తెలంగాణ ఉద్యమాల్లో వీరోచితంగా పోరాడిన చరిత్ర లక్ష్మణ్‌బాపూజీది అన్నారు. మంచి మానవతావాదిగా ప్రజల్లో పేరు తెచ్చుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు దాసరి శ్రీనివాస్, మామిడాల శ్రీనివాస్, చెలమల్ల కిరణ్, మిడుతపల్లి ప్రకాష్, సామల రమేష్‌లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన సంగెపు బుచ్చయ్య బుధవారం మృతి చెందగా గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈమేరకు బుధవారం వారి గృహానికి వెళ్లిన లింగారెడ్డి బుచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చల్ల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అన్న వెంకన్న, గుగులోతు కృష్ణ



# నేడు ములుగుకు మంత్రి హరీష్ రావు రాక



**ములుగు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మరియు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గురువారం ఉదయం ములుగు జిల్లాకు రానున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో రూ. 181 కోట్లతో నిర్మించనున్న మెడికల్ కాలేజీ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే ములుగు మండలం రామచంద్రాపురం గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారు . ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎస్ఎన్సియు ప్రారంభం చేయనున్నారు. అనంతరం బండారుపల్లి రోడ్డు సమీపంలోని తంగేడు మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్, రెడో ౖ చైర్మన్, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌస్ ఆలంలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మెడికల్ కళాశాలలు మంజూరు చేసిన నేపథ్యంలో ములుగు జిల్లాకు కూడా మెడికల్ కాలేజీ మంజూరు చేయగా రూ. 181 కోట్లు నిధులు కేటాయించారు. అలాగే ములుగు మండలంలోని తోతట్టు గ్రామాలు ఎక్కువగా ఉన్న రామచంద్రాపురం రెవెన్యూ గ్రామాలకు మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేయగా పనులకు మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లు హాజరుకానున్నారు. కాగా మంత్రి హరీష్ రావు ములుగుకు వస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

### మెడికల్ కళాశాల పనులకు, 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన, ఆసుపత్రిలో ఎస్.ఎన్.సి.యు ప్రారంభం

### ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి సత్యవతి రాథోడ్

### కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి



# సింగరేణిలో గుర్తింపు ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

### అక్టోబర్ 28న సింగరేణి వ్యాప్తంగా ఎన్నికలు
### బ్యాలట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణ

**భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త**

ఎట్టకేలకు ఉత్తర తెలంగాణ జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి పరిశ్రమలో ఎన్నికలు నిర్వహించుటకు డిప్యూటి లేబర్ కమీషనర్, రిటర్నింగ్ ఆఫీసర్ డి శ్రీనివాసులు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణిలో ఆరవ సారి 2017లో ఎన్నికలు నిర్వహించగా ఆరు సంవత్సరాల అనంతరం ఏడవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలను అక్టోబర్ 28న నిర్వహించాలని కార్మిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. హైదరాబాద్‌లో బుధవారం 14 కార్మిక సంఘాలను సమావేశంకు హాజరు కావాలని ఆర్ఎల్‌సి కోరగా 12 కార్మిక సంఘాలు హాజరయ్యాయి. దీంతో ఆయా సంఘాలతో సమావేశం నిర్వహించినప్పటికి హైకోర్టు కొన్ని కార్మిక సంఘాలు వేసిన ఫిటిషన్ మేరకు అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించాలని కార్మిక మంత్రిత్వ శాఖతో పాటు సింగరేణి యాజమాన్యంను ఆదేశించింది. ఈ మేరకు స్పందించిన రీజినల్ లేబర్ కమీషనర్ ఎట్టకేలకు అక్టోబర్ 28న ఎన్నికలు బ్యాలట్ పద్ధతిలో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. ఉదయం 7 గంటల నుండి 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని నిర్ణయించటం జరిగింది. ఈ లోపు ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని రిటర్నింగ్ ఆఫీసర్ డి శ్రీనివాసులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయటంతో సింగరేణిలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 2017 అనంతరం ఆరు సంవత్సరాల తరువాత జరుగనున్న ఎన్నికలకు



ANNEXURE-"A"

SCHEDULE OF ELECTION

ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సింగరేణిలోని 11 డివిజన్‌ల పరిధిలో ఆర్ఎల్‌సి ఆదేశాల మేరకు ఎన్నికల వాతావరణం ఒక్క సారిగా వేడెక్కింది. ఇదిలా ఉండగా సింగరేణిలో తొలిసారిగా 1998లో మొదటి సారిగా గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) విజయం సాధించింది. రెండవ సారి 2001లో ఎన్నికల్లో సైతం మరో మారు ఏఐటియుసి ఘన విజయం సాధించింది. మూడవ సారి 2003లో ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా కాంగ్రేస్ అనుబంధ ఐఎన్‌టియుసి గెలుపొందింది. నాల్గవ సారి 2007 ఎన్నికల్లో మూడవ సారి ఏఐటియుసి విజయ డంకా మ్రోగించింది. ఐదో సారి 2012లో మొట్ట మొదటి సారిగా టిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ విజయం సాధించింది. ఆరవ సారి సింగరేణిలో 5 అక్టోబర్ 2017లో ఎన్నికలు నిర్వహించగా రెండవ సారి టీబీజీకేఎస్ గెలుపొందింది.

# ఆసుపత్రి నిర్మాణం పై కలెక్టర్ ఆగ్రహం



**నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

పట్టణంలోని పాకాల ఏరియాలో నిర్మిస్తున్న జిల్లా ఆసుపత్రి పనులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పనులలలో నాణ్యత ఒరవడడంతో సంబంధిత అధికారులపై కన్నెర్ర చేశారు.ఇటీవల కాలంలో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పనుల్లో నాణ్యత కొరవడిందని పై అధికారులకు ఫిర్యాదు చేసిన క్రమంలో కలెక్టర్ స్పందిస్తూ 10 కళాల పాటు మన్నికగా ఉండాల్సిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఇలా ఉంటే ఏలా అని ఇంజనీరింగ్ అధికారులకు చీవాట్లు పెట్టారు.కాంట్రాక్టర్ల లాభాల కోసం అధికారులు స్థానికంగా ఉండి పనులను పరిశీలిస్తూ ఉండాలన్నారు.బాధ్యత లేకుండా విధులు ఎందుకు నిర్వహిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు.ఇప్పటికైన ఇంజనీరింగ్ అధికారులు స్థానికంగా ఉండి రోజు పనులను పరిశీలించాలని హెచ్చరించారు.కలెక్టర్‌తో పాటు జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆసుపత్రి సూపరిడెంట్ గోపాల్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీకిషన్, స్థానిక ఏసీపీ తిరుమాల్ రావు ఉన్నారు.

# క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్

**హన్మకొండ,ప్రభాతవార్త**

సమస్యాత్మక క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ సూచించారు.బుధవారం హన్మకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్ సిక్తా పట్నాయక్,ప్రావీణ్య,అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిపేందుకు కీలకమైన భద్రాతామాద్యూళ్లపై ఎన్నికల నిబంధనల నియమావళి పోలీస్‌శాఖ తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ హన్మకొండ, వరంగల్, జనగామ జిల్లాలలో రాబోవు ఎన్నికలను విజయవంతంగా నిర్వహి ంచేందుకు సన్నద్ధం కావాలన్నారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన మార్గదర్శకమైన అనుసరిస్తూపని చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ దాఖల నుండి ప్రచారం పోలింగ్ రోజు నిర్వహణ తదితర అంశాలపైచేపట్టే ప్రణాళికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యాత్మక సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా శాంతిభద్రతను పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రత్యేకచర్యలను వివరించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎన్నికల్లో మద్యం,అక్రమ రవాణా కోసం అనుమానిత వావానాల తనిఖీలు చేపట్టాలన్నారు.ఎని న్నకల ప్రక్రియ ముగింసేంత వరకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు.





